https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే సారథ్యంలో

చాలింపు

తెలంగాణ దిన పత్రిక



పాఠకులకు, ప్రకటనకర్తలకు,
బంధు మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు..

దీపావళి శుభాకాంక్షలు

నేడు కార్యాలయానికి సెలవు..
పునర్దర్శనం సోమవారం

- ఎడిటర్

హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 39 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ ఆదివారం,నవంబర్,8, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో

పేదల కుటుంబాల్లో దీపావళి వెలుగులు

- మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట జిల్లా, నవంబరు 7 దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న పేదల సొంతింటి కలను తమ ప్రభుత్వంలో సాకారం చేస్తున్నామని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్వ్యా ఖ్యానించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల కుటుంబాల్లో దీపావళి వెలుగులు నింపామని పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని 12వ వార్డులో 'మన ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల యజమాని పొన్నం కోమల, సమ్మయ్య ముదిరాజ్ కుటుంబానికి బట్టలు పెట్టి, స్వీట్లు తినిపించి, మంత్రి పొన్నం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దీపావళి సందర్భంగా లబ్ధిదారుడి ఇంట్లో క్రాకర్స్, బాణాసంచా కాల్చి పండుగను చేసుకున్నారు. ఈ సంద ర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మొదటి దశలో పూర్తయిన 2,500కు పైగా ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి సంబరాలు జరుపుతున్నామని మంత్రి పొన్నం తెలిపారు. ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా



ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. రెండో దశలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను వారం పది రోజుల్లో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించే ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పుకొచ్చారు. సొంతింటి కల నెరవేరడం లబ్ధిదారుల కుటుంబాలకు ఎంతో సంతోష కరమైన విషయమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు

ఫిన్‌టెక్, డిజిటల్ బ్యాంకింగ్ రంగాల్లో

గ్లోబల్ పెట్టుబడులకు ప్రోత్సాహం

- మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, నవంబరు 7 : హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఫిన్‌టెక్, గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. ఇండస్ట్రీయల్ అండ్ టెక్నాలజీ ఎకోసిస్టమ్ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. హైటెక్ సిటీలో ఆర్థాఫిన్‌టెక్ కార్యాలయాన్ని మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. ఫిన్‌టెక్, డిజిటల్ బ్యాంకింగ్ రంగాల్లో గ్లోబల్ పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రపంచస్థాయి డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీస్‌లో పరిశోధన, అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నామని చెప్పుకొచ్చారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యవంతమైన మానవ వనరుల తయారీకి రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్--2047 విజన్‌లో భాగంగా గ్లోబల్



కంపెనీలకు హైదరాబాద్‌ను గమ్యస్థానంగా మారుస్తామని ఉద్ఘాటించా రు. బ్యాంకింగ్, అంతర్జాతీయ చెల్లింపులు, డిజిటల్ వాలెట్లలో ఆర్థాఫి న్‌టెక్ సేవలు అందిస్తాయని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

'ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది'..

బీజేపీపై సోనియా విమర్శలు

కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ అధికార బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆ పార్టీ వల్ల పన్నెండేళ్లుగా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలు, రాజ్యాంగ సంస్థల పనితీరుకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆరోపించారు. ఆ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ సహా ఇతర ప్రతిపక్ష పార్టీలకు సమాన అవకాశాలు లభించడం లేదన్నారు. ఈ నెల 10న తన ఆత్మ కథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకాన్ని ఆవిష్కరించనున్న సందర్భంగా ఓ ఆంగ్ల దినపత్రికకు ఇంటర్వూ ఇచ్చారామె. ఈ సంద ర్భంగా ఎన్నికల సంఘం, ప్రముఖ మీడియా సంస్థలపై పట్టు సాధించడం తప్ప.. ఆ పార్టీ చేసిందేమీ లేదని వ్యాఖ్యానించారు. 'ఓటు చోరీ అంశం సహా చాలా విషయాల్లో ప్రజల్లో క్రమంగా అసంతృప్తి పెరుగుతోంది. దేశానికి జరిగిన నష్టాన్ని వారు గుర్తిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ కార్యకర్తలు, నాయకులు ధైర్యంగా పోరాడుతున్నారు. ప్రతిపక్ష పార్టీలతో కలిసి మేం పనిచేస్తున్నాం. పార్టీ విజయావకాశాలు రోజురోజుకూ మెరుగవుతున్నాయి' అని ఆశాభావం వ్యక్తం చేశారు సోనియా. ఇక అత్యవసర పరిస్థితిపై ఆమె స్పందిస్తూ..



నాటి పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ, ఇందిరాగాంధీ స్వయంగా 1977లో ఎన్నికలకు వెళ్లారని గుర్తుచేశారు. ఎమర్జెన్సీ సమయంలో జరిగిన ఉల్లంఘనలపై ఆమె తర్వాత బహిరంగంగా విచారం వ్యక్తం చేసి క్షమాపణలు చెప్పారని పేర్కొన్నారు. సోనియా వ్యాఖ్యలపై కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ స్పందించారు.

ఇంధన నాణ్యతపై వివాదం..
చమురు సంస్థలపై రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ,నవంబర్,07 : పెట్రోల్‌లో ఇథనాల్ కలిపే పరిమితిని చమురు సంస్థలు ఉల్లంఘిస్తున్నాయా? వాహనదారులకు తెలియకుండానే అధిక మోతాదులో ఇథనాల్ కలిపిన ఇంధనాన్ని విక్రయిస్తున్నాయా? అంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కర్ణాటకలోని 7 జిల్లాల నుంచి సేకరించిన పెట్రోల్ నమూనాల్లో 20 శాతానికి మించి ఇథనాల్ ఉన్నట్లు పరీక్షల్లో తేలిందని ఎక్స్ వేదికగా ఆయన ఆరోపించారు. మొత్తం 14 నమూనా లను గుర్తింపు పొందిన ఓ ప్రయోగశాలలో పరీక్షించగా.. 11 నమూనాల్లో ఇథనాల్ 20 శాతానికి మించి ఉన్నట్టు వెల్లడించారు రాహుల్. అందులో గరిష్ఠంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్(ఐఓ సీఎల్) నమూనాలో 31.2 శాతం, హిందుస్థాన్ పెట్రోలియం(హెచ్‌పీ సీఎల్) నమూనాలో 30.5 శాతం ఇథనాల్ ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఇథనాల్ మిశ్రమ విధానంపై విమర్శలు గుప్పిస్తూ.. 'ఈ20 కాస్తా 420గా మారింది.. ప్రజల వాహనాల్లోని పెట్రోల్‌ను దోచుకుంటున్నారు' అని వ్యాఖ్యానించారు. కాగా.. ఈ వ్యవహారంపై కర్ణాటక ప్రభుత్వం, చమురు విక్రయ సంస్థల మధ్య ఇప్పటికే వివాదం నెలకొంది. మరోవైపు.. ఐఓసీఎల్, బీపీసీఎల్ వంటి



పలు సంస్థలు ఈ ఆరోపణల్ని ఖండించాయి. శాంపిల్ కలెక్షన్స్, టెస్టింగ్ విధానంలో లోపాలున్నాయని వ్యాఖ్యానించాయి. తాము విక్రయిస్తున్న ఈ20 పెట్రోల్.. భారత ప్రమాణాల సంస్థ(బీఐఎస్) నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగానే ఉందని స్పష్టం చేశాయి. దేశవ్యాప్తంగా 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పరీక్షించిన 893 నమూనాల్లోనూ ఇథనాల్ శాతం 19 నుంచి 21 మధ్యే ఉన్నట్లు తెలిపాయి. వీటిలో కర్ణాటకకు చెందిన 56 నమూనాలు కూడా ఉన్నాయన్నాయి.

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ సిబ్బందితో కలసి

రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ దీపావళి వేడుకలు..!



న్యూఢిల్లీ,నవంబర్,07 : రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భారత వాయుసేన సిబ్బందితో కలిసి దీపావళి వేడుకలు జరుపుకున్నారు. పశ్చిమబెంగాల్‌లోని బాగ్‌డోగ్రా ఎయిర్‌ఫీల్డ్‌లో నిర్వహించిన వేడుకల్లో సైనికులకు ఆయన మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భారత వైమానిక దళ సిబ్బంది ధైర్యం, క్రమశిక్షణ, అంకితభావాన్ని ఆయన ప్రశంసించారు. మన సాయుధ దళాలు సరిహద్దుల్లో రేయింబవళ్లు కాపలాగా ఉండటం వల్లే, దేశ ప్రజలు ప్రతి పండగను ఆనందంగా, స్వేచ్ఛగా జరుపుకొంటున్నారని తెలిపారు. వారు చూపే ధైర్యం, నిస్వార్థ సేవకు యావత్ దేశం ఎంతో గర్వపడుతోందన్నారు.

డిఫెన్స్ మద్యం అక్రమ దందాలో భార్యాభర్తలు..

ఆల్వాల్‌లో గుట్టురట్టు




హైదరాబాద్, నవంబర్ 7: నగరంలోని ఆల్వాల్‌లో డిఫెన్స్ మద్యం అక్రమ విక్రయాల గుట్టును పోలీసులు రట్టు చేశారు. మాజీ సైనికుల కోటా మద్యం బాటిళ్లను అక్రమంగా విక్రయిస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. డిఫెన్స్ క్యాంటీన్ల నుంచి తక్కువ ధరకు మద్యం కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. శనివారం ఆల్వాల్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ రెండు కేసుల్లో మొత్తం 163 డిఫెన్స్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ. 2.11 లక్షలు ఉంటుందని అంచనా. మొదటి కేసులో సరస్వతీనగర్ లోతుకుంటలో మద్యం నాగప్రసన్న, రామాంజనేయులు ఇంట్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. డిఫెన్స్ మద్యం అక్రమ విక్రయాలపై సమాచారంతో ఈ దాడులు చేపట్టారు. ఇంట్లో నుంచి దాదాపు 96 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. భర్త రామాంజనేయులు డిఫెన్స్ క్యాంటీన్ నుంచి మద్యం తీసుకొస్తుండగా.. వాటిని భార్య నాగప్రసన్న విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. భార్య నాగప్రసన్నను అరెస్ట్ చేసి.. భార్యాభర్తలిద్దరిపైనా కేసు నమోదు చేశారు. రెండో కేసులో న్యూ బోయిన్‌పల్లి సొజన్య కాలనీలో స్టేట్ టాస్క్‌ఫోర్స్ టీమ్ దాడులు నిర్వహించింది. ముసిమి లెంక(39) అనే మహిళ ఇంట్లో తనిఖీలు చేపట్టగా... 67 డిఫెన్స్ మద్యం బాటిళ్లు పట్టుబడ్డాయి. మద్యం అక్రమంగా విక్రయిస్తున్న మహిళను అరెస్ట్ చేశారు. రెండు కేసుల్లో నిందితులను ఆల్వాల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు అధికారులు అప్పగించారు. కేసు నమోదు చేసిన ఎక్సైజ్ అధికారులు.. డిఫెన్స్ కోటా మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విశాఖ వేదికగా గ్లోబల్ సమ్మిట్..
ప్రపంచ పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం

- నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో 'సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్'- 59 దేశాల నుంచి 1250 మందికి పైగా ప్రతినిధుల భాగస్వామ్యం- ఏపీలో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా సీఎం చంద్రబాబు

అమరావతి,నవంబర్,07 : విశాఖపట్నం నగరం మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సుకు వేదిక కానుంది. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో 31వ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖలో జరగనుంది. 'నావిగేటింగ్ న్యూ వరల్డ్ ఆర్డర్: ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్' అనే థీమ్‌తో నిర్వహించే ఈ సదస్సులో 59 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొననున్నారు. ప్రపంచ దేశాల ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామిక దిగ్గజాలు, సాంకేతిక నిపుణులను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సు ఏర్పాట్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు సీఐఐ ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఈ సదస్సు ద్వారా ప్రపంచానికి తెలియజేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. విధాన రూపకర్తలు, పెట్టుబడిదారులు, విద్యాసంస్థలు, అంకుర సంస్థలను అనుసంధానించడం ద్వారా చర్చలను వాణిజ్య, సాంకేతిక భాగస్వామ్యాల దిశగా నడిపించాలని సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులు సురక్షితం, సులభతరం అనే భరోసాను ప్రపంచ పారిశ్రామికవేత్తలకు కల్పించాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, సెమికండక్టర్ రంగాల్లో ఉన్న పెట్టుబడి అవకాశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఈ సదస్సులో మొత్తం 1,250 మందికి పైగా దేశ,



విదేశీ ప్రతినిధులు పాల్గొంటారని అంచనా. వీరిలో 15 మంది విదేశీ మంత్రులు, 40 మందికి పైగా అంతర్జాతీయ వక్తలు, 350 మంది విదేశీ ప్రతినిధులు, 900 మంది భారతీయ ప్రతినిధులు ఉన్నారు. సింగపూర్, నేపాల్, యూఏఈ, కెనడా,ఈజిప్ట్ వంటి అనేక దేశాల నుంచి ప్రభుత్వ ప్రతినిధులు, మంత్రులు హాజరుకానున్నారు. అలాగే, ప్రపంచ ఆహార కార్యక్రమం, ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఐక్యరాజ్యస మితి పర్యావరణ కార్యక్రమం వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడాపాల్గొంటారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో ఆరు కీలక అంశాలపై ప్రధానంగా చర్చలు జరగనున్నాయి.

ఇరాన్‌తో యుద్ధమే లేదు..
ఇజ్రాయెల్‌ను నేనే కాపాడాను: ట్రంప్

వాషింగ్టన్,నవంబర్,07 : ఇరాన్‌తో నెలకొన్న ఘర్షణను 'యుద్ధం'గా పరిగణించలేమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ విషయంలో వాషింగ్టన్ గణనీయమైన పురోగతి సాధించిందని, ఘర్షణకు ముందు కంటే ఇప్పుడే తాము ఎక్కువ చమురును పొందుతున్నామని పేర్కొన్నారు. "గత ఐదు నెలలుగా ఈ ఘర్షణలో ఎవరూ గాయ పడలేదు, చనిపోలేదు. అలాంటప్పుడు దీన్ని యుద్ధం అని ఎలా అంటారు? ఇది యుద్ధం కాదు" అని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యల భవిష్యత్ కార్యాచరణపై అనిశ్చితి కొనసాగుతున్న తరుణంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ట్రంప్ ప్రభుత్వం ఇప్పటికీ సైనిక ప్రత్యామ్నాయాలపై చర్చిస్తున్నప్పటికీ, ఇది యుద్ధం కాదని ఆయన నొక్కి చెప్పడం గమనార్హం. మరోవైపు, ఇరాన్ అణ్వస్త్ర దేశంగా మారకుండా తాను అడ్డుకోకపోయి ఉంటే, ఈ రోజు ఇజ్రాయెల్ సహా మొత్తం పశ్చిమాసియా ఉనికిలో ఉండేది కాదని ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ఈ మేరకు ఒక పోస్ట్ చేశారు. ఇరాన్ అణు ఆశయాలను అడ్డుకోవడంలో తన పాత్ర అందరికీ తెలిసినా, ఎవరూ బహిరంగంగా అంగీకరించరని ఆయన పేర్కొన్నారు. "నేను ఇరాన్‌ను అణుశక్తిగా మారకుండా ఆపకపోతే ఇజ్రాయెల్, వాస్తవానికి మొత్తం పశ్చిమాసియా ఈరోజు ఉండేది కాదు. ఈ నిజాన్ని ఎవరూ చెప్పరు, కానీ అందరికీ తెలుసు!" అని ట్రంప్ తన పోస్టులో రాసుకొచ్చారు. ఇరాన్ అణ్వాస్త్రాలను అభివృద్ధి చేయకుండా నిరోధించడమే లక్ష్యంగా 2025, 2026 సంవత్సరాల్లో



అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌లోని అణు, సైనిక స్థావరాలపై భారీ దాడులు చేసిన విషయం తెలిసిందే.

అయితే, ఈ దాడుల వల్ల ఇరాన్ అణు కార్యక్రమానికి ఎంత నష్టం వాటిల్లిందనే దానిపై ఇప్పటికీ స్పష్టత లేదు. అక్టోబర్‌లో వెలువడిన కాంగ్రెషనల్ రీసెర్చ్ సర్వీస్ (సీఆర్ఎస్) నివేదిక ప్రకారం.. ఈ దాడులు ఇరాన్ అణ్వాస్త్ర సామర్థ్యాన్ని ఎంతవరకు ప్రభావితం చేశాయో చెప్పడం కష్టమని పేర్కొంది. అంతేకాకుండా గతంలో చేసిన అంచనాల ప్రకారం, ఇరాన్ అసలు అణ్వాస్త్రాలను నిర్మించడం లేదని కూడా ఆ నివేదిక గుర్తు చేసింది. మరోవైపు, తమ అణు కార్యక్రమం కేవలం శాంతియుత ప్రయోజనాల కోసమేనని, అణ్వాస్త్రాలను అభివృద్ధి చేసే ఉద్దేశం తమకు లేదని ఇరాన్ మొదటి నుంచి స్పష్టం చేస్తోంది.



నారాయణపేటలో దీపావళి సందడి-నేడే లక్ష్మి పూజలు

-రద్దీగా మార్కెట్... -నింగినంటిన బాణసంచా,పూజా సామగ్రి, పూలు,పండ్ల ధరలు... -బెంబేలెత్తిపోయిన ప్రజలు... -నారాయణపేటలో పోలీసుల చర్యలతో ఒకే చోటుకు చేరిన బాణాసంచా దుకాణాలు...

నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట జిల్లాలో దీపావళి సందడి నెలకొంది. ఆదివారం లక్ష్మి పూజలు, సోమవారం పండుగను ఘనంగా జరుపుకునేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి అమావాస్య రావడంతో రాత్రివేళ లక్ష్మి పూజలు నిర్వహించేందుకు వ్యాపారస్తులు,ప్రజలు సిద్ధమయ్యారు.ఇందులో భాగంగా దీపావళి నేపథ్యంలో శనివారం నారాయణపేట జిల్లా కేంద్రం ప్రజలతో కిటకిటలాడింది. కిరాణం,బట్టలు,రెడిమేంట్, సెల్ ఫోన్లు, నూతన వాహనాల కొనుగోలు,పూజా సామాగ్రి,పండ్లు,పూల దుకాణాలు ఖరీదు దారులతో నిండికపోయాయి. వివిధ గ్రామాల నుంచి రైతులు బంతిపూలు, మామిడి ఆకులు,నువ్వుల కట్టెలు,గుమ్మడికాయలు తీసుకొచ్చి మార్కెట్లో విక్రయించారు.ఎన్నో రకాల ప్రమిదలను మహిళలు ఖరీదు చేశారు.ప్రమిదల్లో దీపాలను వెలిగిస్తారు.

అలాగే రెడ్ మెంట్ దీపాలను ఖరీదు చేశారు.ఆదివారం రాత్రి లక్ష్మీదేవిని పూజించి.. బాణసంచా కాల్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దీపావళి పండగ నేపథ్యంలో జిల్లాకు కొత్త కళ వచ్చింది. బాణసంచా, పూజా సామగ్రి కొనుగోలు చేసే వారితో నారాయణపేట జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో మార్కెట్లన్నీ కిటకిటలాడాయి. స్వీట్స్, బంగారు,వస్త్ర,కిరాణా షాపులు కళకళలాడాయి. అయితే మందుగుండు సామగ్రి ఏటా లాగే ధరలు నింగినంటాయి.శనివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో కొబ్బరికాయలు, పండ్లు,పూలతో పాటు వివిధ రకాలపూజా సామాగ్రిని ఖరీదు చేసేందుకు గ్రామీణ ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో పట్టణంలోని ప్రధాన రోడ్లు ఖరీదు దారులతో కిటకిటలాడాయి. బంతిపూలు కిలో ధర వంద రూపాయల వరకు పలికింది. నిన్న మొన్నటి వరకు పండ్లు కిలో రూ.వంద నుంచి రూ.150కు లభించగా.. ప్రస్తుతం రూ. 200 నుంచి రూ.250 వరకు విక్రయిస్తున్నారు.బంతి, చామంతి,గులాబీ తదితర పూల ధరలు ఆకాశాన్ని తాకాయి.

ఓకే చోటా బాణాసంచా దుకాణాలు...

ప్రతి ఏటా దీపావళి పండుగ నేపథ్యంలో నారాయణపేటలో బాణాసంచా దుకాణాలు ఎక్కడపడితే అక్కడ ఏర్పాటు అయ్యేవి.అయితే ఈసారి పోలీసులు కట్టిన చర్యలు చేపట్టడంతో అన్ని ఒకే చోటకు చేరాయి.జిల్లా కేంద్రంలో ఈసారి దాదాపు 26 మందుగుండు సామగ్రి విక్రయాల షాపులు వెలిశాయి.ఈ దుకాణాలు ముందుగా పట్టణంలో ఎక్కడపడితే అక్కడ ఏర్పాటు కాగా స్థానిక ఎస్సై ఏ.వెంకటేశ్వర్లు చేపట్టిన చర్యలతో అన్ని దుకాణాలు స్థానిక ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు స్థలంలోనే ఏర్పాటు చేశారు.వాటికి నెంబర్లను కేటాయించారు.అన్ని మండల కేంద్రాలతో పాటు ప్రధాన పట్టణాల్లో టపాసులు అమ్మకాలు మొదలయ్యాయి.అయితే గత ఏడాదితో పోలిస్తే బాణాసంచా సామగ్రి ధరలు పది నుంచి 20 శాతం వరకు పెరిగినట్టు వినియోగదారులు చెబుతున్నారు.అయితే అత్యధికులు





పరిమిత స్థాయిలోనే వాటిని కొనుగోలు చేస్తున్నారు.

దీపాలు వెలిగించి...

దీపావళి పండుగలో దీపాలు (దీపాంతాలు) వెలిగించడం అత్యంత ముఖ్యమైన సాంప్రదాయం.దీపావళి అనే పదానికి'దీపాల వరుస'అని అర్థం.ఈ పండుగ రోజున ప్రమిదల్లో దీపాలు వెలిగించడం వెనుక ఎంతో లోతైన ఆధ్యాత్మిక,శాస్త్రీయ, సామాజిక కారణాలు ఉన్నాయి.దీపావళి దీపాల విశిష్టత విషయానికొస్తే.. చీకటిపై వెలుగు విజయం. దీపం అనేది జ్ఞానానికి, శ్రేయస్సుకు చిహ్నం. జీవితంలోని అజ్ఞానం, బాధలు అనే చీకట్లను తొలగించి,జ్ఞానమనే వెలుగును నింపడానికి దీపాలను వెలిగిస్తారు.దీపావళి రోజున ఇల్లంతా దీపాలతో అలంకరిస్తే, సంపదలకు అధిదేవత అయిన లక్ష్మీదేవి మన ఇంట అడుగుపెడుతుందని ప్రజలు,వ్యాపారస్తులు నమ్ముతారు.







వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ శిశు సంరక్షణ దినోత్సవం నిర్వహించిన మదర్ థెరిసా సొసైటీ

ఎల్బీనగర్, నవంబర్7, డీకే చాటింపు:– మదర్ థెరిసా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శిశు సంరక్షణ దినోత్సవం సందర్భంగా పెడియట్రిషన్ డాక్టర్ శ్వేత మాట్లాడుతూ పిల్లలకు మొదటి సంవత్సరం చాలా ముఖ్యం మనం తీసుకునే జాగ్రత్తల వల్ల మొత్తం జీవితం సులువుగా ఉంటుంది ఆరోగ్యకరమైన బిడ్డ పుట్టాలి అంటే ఆరోగ్యకరమైన తల్లులు ఉండాలి. తల్లులు న్యూట్రిషన్ ఫుడ్ అండ్ మంచి ఆహారం తీసుకోవాలి కాన్పు ఆస్పత్రి లో చేసుకోవడం మంచిది వెంటనే తల్లి పాలు ఇవ్వడం మొదటి 6నెలలు కేవలం తల్లి పాలు ఇవ్వడం మంచిది సకాలం లో టీకా వేపించడం వల్ల పిల్లలకు ఇన్ఫెక్షన్ రాకుండా దోహదపడుతుంది 6 నెలల తర్వాత మంచి పోషకాలు ఉన్న ఫుడ్ పెట్టడం మంచిది ఇన్ఫెక్షన్ రాకుండా చేతులు మంచిగా కడుక్కోవాలి పరిశుభ్రమైన నీళ్లు తాగడం వల్ల బిడ్డ మొదటి సంవత్సరం ఆరోగ్యకరంగా ఉంటారు పిల్లల కు ఎలాంటి ఇబ్బంది ఉన్న వెంటనే దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లాలి జీఓఖ స్కీమ్ కింద



ట్రాన్స్పోర్ట్ కూడా ఉంటుంది మీ పిల్లలను ఆరోగ్యంగా ఉంచుకోవాలని వైద్యులు కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపరిడెంట్ డి నాగేందర్, సామాజిక కార్యకర్త చేపూరి శంకర్, ఆర్ఎంఓ డాక్టర్ దామోదర్, ఆర్ఎంఒ రుచిత, సీఎంఓ సంధ్య, డాక్టర్ అబ్దుల్ రెహమాన్,సందీప్ పాల్గొన్నారు.

నేడే కోస్గిలో సీఎం పర్యటన పటిష్ట బందోబస్తు

-నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్... -సర్ సి.వి.రామన్ సైన్స్ మ్యూజియాన్ని ప్రారంభించనున్న సీఎం...





నారాయణపేట,(డీకే చాటింపు): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలో సర్ సి.వి.రామన్ సైన్స్ మ్యూజియం ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.ఈ సందర్భంగా సీఎం పర్యటన బందోబస్తు విధుల నిర్వహణకు వచ్చిన పోలీసు అధికారులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ డాక్టర్ జి.వినీత్ శనివారం భద్రతాపరమైన సూచనలు,విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు.సీఎంపర్యటనను దృష్టిలో ఉంచుకొని సుమారు 300 మంది పోలీసు అధికారులు, సిబ్బంది,రెండు తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్ పోలీసులతో విస్తృత స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.బందోబస్తు విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు మొత్తం 9 సెక్టార్లుగా విభజించి, దుద్యాల రోడ్డు నుంచి శివాజీ చౌక్,సైన్స్ మ్యూజియం, ముసిరిపా నుంచి దౌల్తాబాద్ రూట్ వరకు ప్రతి సెక్టార్కు డీఎస్పీ,సీఐ,ఎస్సై స్థాయి అధికారులను ఇన్చార్జీలుగా నియమించి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ప్రతి ప్రాంతంలో నిరంతర పర్యవేక్షణ ఉండేలా పటిష్టమైన భద్రతా ప్రణాళికను రూపొందించినట్లు పేర్కొన్నారు.సీఎం పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధులకు కేటాయించిన అధికారులు,సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాల్లో ముందుగానే విధుల్లో చేరి, సీఎం పర్యటన ముగిసి తిరిగి వెళ్లే వరకు అక్కడే అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.బందోబస్తు



విధుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో, క్రమ శిక్షణతో సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు. విధి నిర్వహణలో ఎట్టి పరిస్థితుల్లోనూ అలసత్వం వహించరాదని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా కదలికలను గుర్తించిన వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.అన్ని శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ముఖ్యమంత్రి పర్యటనను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేలా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీలు మహేష్ నల్లపు లింగయ్య,సీఐలు సైదులు, శివ శంకర్,రామ్ లాల్, భగవంత్ రెడ్డి,ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త బస్టాండ్ లోపలికి బస్సులు రాక ప్రజల ఇబ్బందులు...

మూడు నెలలు అయినా కూడా పట్టించుకోని మంచిర్యాల, ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్లు:ఎంసీపీఐ యూ పార్టీ నాయకులు



బెల్లంపల్లి (డికే చాటింపు)ఎం సిపిఐయు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ ను సందర్శించటం జరిగింది అనంతరం ఎంసిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లిలోని కొత్త బస్టాండ్ లో గుంత ఏర్పడిందని గత మూడు నెలల నుండి బస్సులను లోపలికి వెళ్లకుండా ఆపారని బస్సులు లోపలికి వెళ్లకపోవడం వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని బుంగ ఏర్పడి 3నెలలు కావస్తున్నా కూడా ఆర్టీసీ డిపో మేనేజర్లు పట్టించుకోకపోవడం చాలా సిగ్గుచేటు అని ప్రజలు విద్యార్థులు వర్షానికి తడుస్తూ ఎండకు ఎండుతూ ఇబ్బందులు పడుతున్న కూడా అధికార యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరించటం చాలా బాధాకరమని సింగరేణి మైనింగ్ అధికారులు వచ్చి పర్యవేక్షించినప్పటికీ ఇంతవరకు బస్టాండ్ ను పట్టించుకోకపోవడం బెల్లంపల్లి ప్రజల పట్ల చిన్నచూపు చూడడమేనని భావిస్తున్నాం,ఇప్పటికైనా సంబంధిత అధికారులు మంచిర్యాల, ఆసిఫాబాద్, డిపో మేనేజర్లు, అలాగే మంచిర్యాల జిల్లా కలెక్టర్, సంబంధిత, బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి స్పందించి బస్సులు బస్టాండ్ లోపలికి వెళ్లే విధంగా చూడగలరని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి తోగరి రాహుల్, శ్రీనివాస్ పాల్గొన్నారు

తెలంగాణ తరఫున జాతీయ క్రికెట్ పోటీలకు మహ్మద్ అఫ్వాన్ ఎంపిక

-నారాయణపేట శ్రీ సాయి జూనియర్ కళాశాల విద్యార్థి...

-మహ్మద్ అఫ్వాన్ ను అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్...

నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట శ్రీ సాయి జూనియర్ కళాశాల విద్యార్థి మహ్మద్ అఫ్వాన్(ద్వితీయ సంవత్సరం) ఎస్జీఎఫ్ జాతీయ స్థాయి అండర్–19 క్రికెట్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికయ్యారు.మధ్యప్రదేశ్లో జరగనున్న ఈ జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ జట్టు తరఫున అఫ్వాన్ పాల్గొననున్నారు.ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి,తన క్రీడా నైపుణ్యాన్ని చాటుకున్న అఫ్వాన్ జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా శ్రీ సాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అఫ్వాన్ను ప్రత్యేకంగా అభినందించి,జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి,నారాయణపేట జిల్లాకు,కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఎన్డీసీఏ క్రికెట్ కోచ్ అజయ్ అఫ్వాన్ను అభినందించారు.ఈ విజయంపై కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు, కుటుంబ సభ్యులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.



రైతంగ పోరాటాలలో ఎర్రన్నపాత్రకీలకమైనది

అఖిల భారత రైతు కూలీ సంఘంరాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి

నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 7 (డీకేచాటింపు): కామ్రేడ్ అగ్గు ఎర్రన్న అకాల మృతి పార్టీకి తీరని లోటు అని రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతిఅన్నారు.శనివారం రోజు కుటుంబాన్ని పరామర్శించి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐ కేఎంఎస్ రాష్ట్ర అధ్య క్షులు మామిడాల భిక్షపతి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి కే సాయన్న,రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్య నరసయ్య బి సాయిలు జిల్లా నాయకులు ఎల్ పర్వయ్య,నాయకులు అగ్గు చిన్నయ్య,డి బన్నికే అనంతయ్య, బుర్రి గంగాధర్,సచిన్, తుంగపల్లి రాజ్ కుమార్ కలసి కుటుంబాన్ని ఆయన స్వగ్రామం మోపాల్ లో పరామర్శించారు. నాయకులందరూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆయన రైతాంగ ఉద్యమంలో ఎర్రన పాత్ర ఎనలేనిది అన్నారు. 1980 దశకంలో ఫారెస్ట్ అధికారులు జులుం కు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. భూమి కోసం, కూలి రేట్లు పెంపు,గిట్టుబాటు ధరలు సాగునీరు, విద్యుత్ కోసం జరిగిన అనేక పోరాటాలు ఆయన భాగమ య్యారన్నారు.



డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
ఆదివారం,నవంబర్,8, 2026

వ్యవస్థ నిర్లక్ష్యానికి బలైన పసిప్రాణాలు..!

వారిలో ఒకరు పెద్దయ్యాక డాక్టర్ కావొచ్చు. మరొకరు యాక్టర్, లాయర్ కావొచ్చు. ఇంకొకరు ఇంజినీర్ కావొచ్చు. మరొకరు శాస్త్రవేత్త కావొచ్చు. ఏమో.. వీరిలో ఎవరైనా రాష్ట్రపతి, ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి కూడా అయ్యేవారేమో! న్యూటన్ పెద్దయ్యాక శాస్త్రవేత్త అవుతాడని ఎవరూహిం చారు? హైదరాబాద్‌లో పుట్టిన సత్య నాదెళ్ల మైక్రోసాఫ్ట్ సీఈఓ అవుతారని ఎవరికి తెలుసు? పేపర్‌బాయ్‌గా పనిచేసిన ఏపీజే అబ్దుల్ కలాం ఇస్రో శాస్త్రవేత్తగా, ఆ తర్వాత భారత రాష్ట్రపతిగా ఎదుగుతారని ఎవరైనా ఊహించారా? చెన్నైలోని చిన్న రెండుగదుల ఇంట్లో పెరిగిన సుందర్ పిచాయ్ ఒకరోజు గూగుల్ సీఈఓ అవుతారని అప్పట్లో ఎవరికి తెలుసు? అలాంటి బంగారు భవిష్యత్తును మోసు కొచ్చిన ఐదుగురు నవజాత శిశువులు ఆదిలాబాద్ రిమ్స్‌లో వ్యవస్థ నిర్లక్ష్యానికి బలయ్యారు. పుట్టి కొన్నిరోజులు కూడా గడవకముందే వారి జీవి తాలు ముగిశాయి. మరో పదిహేడుమంది శిశువులు చికిత్స పొందుతున్నారు. వారిలో ఒకరిద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు అధికారిక సమాచారం. పసికందుల కేరింతలతో సందడిగా ఉండాల్సిన శిశువుల వార్డు ఒక్కసారిగా ఆర్తనాదాలతో నిండిపోయింది. తల్లిదండ్రుల కళ్లముందే వారి బిడ్డలు ప్రాణాలు కోల్పోయారు. ప్రభుత్వం మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. బాధలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడం అవసరమే. అయితే ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంతో ప్రభుత్వ బాధ్యత పూర్తయినట్టుగా భావించలేం. డబ్బు ఇవ్వడం నష్టానికి పరిహారం కావచ్చు.. కానీ నిర్లక్ష్యానికి సమాధానం కాదు. అసలు ప్రమాదం ఎందుకు జరిగింది? ముందస్తు జాగ్రత్తలు ఎందుకు తీసుకోలేదు? బాధ్యులు ఎవరు? ఇవే తేలాల్సిన అసలు ప్రశ్నలు. ఇక్కడ మరో ప్రశ్న కూడా ప్రజల్లో చర్చకు వచ్చింది. సాధారణంగా పెద్ద సంఖ్యలో ప్రజలు చనిపోయిన ఘటనల్లో నేతలు హుటాహుటిన వెళ్లి వరామర్శిస్తారు. కుటుం బాలను ఆదుకుంటామని హామీలు ఇస్తారు. ఎక్స్‌గ్రేషియాలు ప్రకటి స్తారు. కానీ రోజుల వయస్సున్న ఈ పసికందుల విషయంలో మాత్రం అదే స్థాయి స్పందన కనిపించ లేదనే విమర్శలు వచ్చాయి. చిన్నారులకు ఓటు హక్కు లేదు కాబట్టేనా వారి ప్రాణాలకు రాజకీయ ప్రాధాన్యం లేదన్న చులకన భావం ఏర్పడిందా? అన్న ప్రశ్న కూడా వినిపించింది.“కొందరికి అడక్కుం డానే ఉచిత హామీలిస్తున్న నేతలు.. చిన్నారులకు ఓటు హక్కులేదు కదా!” అనే ‘కిక్’ సినిమా డైలాగ్‌ను గుర్తుచేసుకుంటూ స్థానికంగా కొందరు చేసిన వ్యాఖ్యలు ఈ విషాదం ఎంతటి ప్రశ్నను లేవనెత్తిందో సూచిస్తు న్నాయి. ఇది కేవలం ఒక వ్యంగ్య వ్యాఖ్యగా తీసిపారే యాల్సిన విషయం కాదు. ప్రజా స్వామ్యంలో ఓటు వేయగల వయస్సు ఉన్నా లేకపోయినా ప్రతి పౌరుడి ప్రాణానికి సమాన విలువ ఉండాలి. ముఖ్యంగా రక్షణ కోసం పూర్తిగా ప్రభుత్వ వ్యవస్థపై ఆధారపడిన నవజాత శిశువుల విషయంలో బాధ్యత మరింత ఎక్కువగా ఉండాలి. ప్రైవేటు ఆస్పత్రిలో ఇలాంటి ఘటన జరిగితే యాజమాన్యాన్ని ప్రశ్నిస్తాం. నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తాం. మరి ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగితే బాధ్యత ఎవరిది? ప్రభుత్వమే యజమాని. ప్రభుత్వమే నిర్వహణాధికారి. ప్రభుత్వమే పర్యవేక్షకుడు. కాబట్టి ఎక్స్‌గ్రేషియా ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదు.. వ్యవస్థలో ఎక్కడ లోపం జరిగిందో గుర్తించి, దానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి.ఏసీ ఎందుకు చెడిపోయింది? షార్ట్‌సర్క్యూట్ ఎలా జరిగింది? వైరింగ్ సక్రమంగా ఉందా? విద్యుత్ హెచ్చుతగ్గులు ఏమైనా కారణమా? పరికరాల నిర్వహణ ఎలా జరుగుతోంది? ఫైర్ సేఫ్టీ ఏర్పా ట్లు పనిచేస్తున్నాయా? శాశ్వత ఎలక్ట్రిషియన్లు, సాంకేతిక సిబ్బంది సరిపడా ఉన్నారా? ఆస్పత్రిలోని కీలక విభాగాలను అధికారులు ఎంతవరకు పర్యవేక్షిస్తున్నారు? ఇవన్నీ సమగ్ర దర్యాప్తులో తేలాలి. ఆదిలాబాద్ ఘటన ఒక్కటే కాదు. తెలంగాణలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు, ఇతర భవనాల్లో అగ్ని ప్రమాదాలు జరిగిన ప్రతిసారీ భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు తలెత్తుతూనే ఉన్నాయి. హైదరాబాద్‌లో గాంధీ ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం, ఇతర ఆస్పత్రుల్లో షార్ట్‌సర్క్యూట్ ఘటనలు గతంలోనూ నమోదయ్యాయి. 0 5లో గుల్జార్‌హౌజ్ అగ్ని ప్రమాదంలో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నారు. ప్రతి ఘటన తర్వాత విచారణలు, తనిఖీలు, భద్రతా చర్యల ప్రకటనలు రావడం జరుగుతోంది. కానీ ఒక ఘటన నుంచి మరో ఘటన వరకు వ్యవస్థలో శాశ్వత మార్పు ఎంత వచ్చింది? అన్నది మాత్రం ప్రశ్నగానే మిగులుతోంది.ఒకసారి ప్రమాదం జరిగితే విచారణ.. తర్వాత ఎక్స్‌గ్రేషియా.. కొంతకాలానికి మళ్లీ మామూలు పరిస్థితి.. ఇదే పద్ధతి కొనసాగితే ప్రమాదాలు ఆగవు. గత ఘటనల నుంచి పాఠాలు నేర్చుకుని, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో విద్యుత్, ఫైర్ సేఫ్టీ, అత్యవసర మార్గాలు, పరికరాల నిర్వహణ, సిబ్బంది కొరత తదితర అంశాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలి. లోపాలున్న చోట తక్షణమే సరిదిద్దాలి. బాలల హక్కుల పరిరక్షణకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రత్యేక చట్టాలు, కమిషన్లు ఉన్నాయి.



మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 7 (డీకే చాటింపు): నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆర్థిక తోడ్పాటును అందిస్తూ ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పథ కంలో భాగంగా జిల్లాలో ఇప్పటికే నిర్మాణాలు పూర్తి అయిన గృహాల లో దీపావళి పండుగ ను పురస్కరించుకుని ‘మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించే లా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీ కృత జిల్లా కార్యాల యాల సముదాయం లో శనివారం ఈ కార్యక్రమం అమలు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశమై సూచ నలు చేశారు. ఇంది రమ్మ పథకం కింద నిర్మాణం పూర్తయిన ఇళ్లలో దీపావళి పండుగ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబా లతో కలిసి దివ్వెలు వెలిగించి, ప్రత్యేక సంబురాలు నిర్వహిం చుకునేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. లబ్ధిదారులు తమ సొంత ఇంటిలో తొలి దీపావళి వేడుక ను ఆనందోత్సాహంతో జరుపుకునేలా ఈ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వ హించాలన్నారు. అధి కారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమా నికి సంబంధించిన ఏర్పాట్లను ముందు గానే పూర్తి చేయాలని, లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు, అధికారు లు భాగస్వాములు అయ్యేలా చూడాల న్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబించేలా మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహిం చాలని కలెక్టర్ అధి కారులను ఆదేశిం చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ఇంచార్జి హౌసింగ్ పీ.డీ గీత, జెడ్పీ సీఈఓ సాయా గౌడ్,డీఆర్డీఓ సాయన్న, ఎం.ఎస్.ఓలు, సంబం ధిత అధికారులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలుతెలిపిన ప్రభుత్వ సలహాదారు, జిల్లా కలెక్టర్ ,పోలీస్ కమిషనర్



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 07(డీకే చాటింపు): దీపావళి పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు పి.సుదర్శన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిష నర్ సాయి చైతన్య లు జిల్లా ప్రజలకు శుభా కాంక్షలు తెలియ జేశారు. ప్రజలందరి జీవితాల్లో కష్టాల కారుచీకట్లు తొలగి పోయి, చిరుదివ్వెల వెలుగుల వలే అను నిత్యం సుఖ సంతో షాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇంటిల్లిపాది ఆనందం గా జరుపుకోవాలని అభిలషించారు.

దీపావళి పండుగ సందర్భంగా పేకాట పూర్తిగా నిషేధం

- పేకాట ఆడినా,ఆడిం చినా కఠినచర్యలు తప్పవు పోలీస్ కమిషనర్ వెల్లడి-

పండుగ నేపథ్యంలో స్పెషల్ టీం లు మరియు పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు

నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 7 (డీకే చాటింపు): దీపావళి పండుగ నేపథ్యంలో నిజామా బాద్ పోలీస్ కమిష నరేట్ పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్లలో పేకాటను పూర్తిగా నిషేధించినట్లు పోలీస్ కమిషనర్ పి. సాయిచైతన్యతెలిపారు పండుగ సమయంలో ఎవరైనా పేకాట ఆడినా పేకాట స్థావరాలు నిర్వహించినా, ఇతరు లను పేకాట ఆడేందు కు ప్రోత్సహించినా లేదా పేకాట నిర్వహ ణకు సహకరించినా వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చ రించారు.కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు పేకాటపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి , ఎక్కడైనా పేకాట నిర్వహిస్తున్నట్లు సమా చారం అందితే తక్ష ణమే చర్యలు తీసుకో వాలని ఆదేశాలు జారిచేసారు.ప్రజలు కూడా తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా పేకాట ఆడుతున్నా , ఆడిస్తున్నా లేదా పేకాట నిర్వహణకు ప్రోత్సహిస్తున్నట్లు తెలిసినా వెంటనే నిజామాబాదు పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659700 కు సమాచారం అందిం చాలని పోలీస్ కమి షనర్ కోరారు. పండుగ నేపథ్యంలో స్పెషల్ టీం లు మరియు పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉ ంచుతా మని తెలిపారు.పండు గను ప్రశాంతంగా ఆనం దంగా జరుపుకోవాలి అని సూచించారు.

పేదల సొంతింటి కలే ప్రజా ప్రభుత్వ సంకల్పం:మంత్రి పొంగులేటి



(డీకే చాటింపు ,హైదరాబాద్): రాష్ట్రంలో ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇంట్లో దీపావళి కార్యక్రమంపై శనివారం సచివాలయంలో హౌసింగ్ అధికారులతో సమీక్షించారు.మంత్రి మాట్లాడుతూ మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసిందని వివరించారు.గత ప్రభుత్వ హయాంలో పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ లక్షలాది కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురింపజేస్తోందని మంత్రి పేర్కొన్నారు.పేదల ఇళ్లలో వెలుగులు నింపుతూ, వారి కుటుంబాలతో కలిసి దీపావళి పండుగ సంతోషాలను పంచుకోవాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమ నార్రు.కార్యక్రమంలో భాగంగా ఆదివారం పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం కామంచికల్, నేలకొండపల్లి మండలం కోర ట్లగూడెం, కూసుమంచి మండలం పాలేరులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి మంత్రి వేడుకల్లో పాల్గొననున్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో మమేకమై పండుగ సంబరాలను పంచుకోనున్నారు.

మాధవ నగర్‌లో స్టీమ్ డెంటల్ కేర్ ప్రారంభం..

ఆధునిక దంత వైద్య సేవలు



ఎల్బీనగర్,(డీకే చాటింపు)ఎల్బీనగర్ పరిసర ప్రాంత ప్రజలకు అత్యాధునిక దంత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కర్మన్‌ఘాట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ రోడ్ నంబర్ 10లో స్టీమ్ డెంటల్ కేర్, మ్యాక్సిలోఫేషియల్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే పల్లె వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ నీలికంటి సత్యం, మాధవ నగర్ కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ హాజరయ్యారు. ఆసుపత్రి నిర్వాహకులు చిలువేరు అశోక్, ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ మనోజ్ కుమార్ చిలువేరు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కేంద్రంలో డెంటల్ ఇంప్లాంట్స్, రూట్ కెనాల్, బ్రేసెస్, ఓరల్ సర్జరీ, ఫేషియల్ ఎస్తెటిక్స్ తదితర ఆధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ స్థానిక ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చిలువేరు శ్రీనివాస్, బొడ్ల మల్లికార్జున్ గుప్తా, మణిపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, ముత్యాలు, కడారి రాజేష్ యాదవ్, సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, అడ్వకేట్ ప్రభాకర్ రెడ్డి తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 07(డీకే చాటింపు): జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను శనివారం కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ రాజాగౌడ్ తో కలిసి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ తదితరులు ఉన్నారు.

బీజేపీ తెలంగాణ రాష్ట్ర సహ ఇంచార్జ్ రేఖ శర్మ ఎంపీని సన్మానించిన బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు కోలన్ శంకర్ రెడ్డి

న్యూఢిల్లీ, (డీకే చాటింపు) బీజేపీ జాతీయ సంఘటన ప్రధాన కార్యదర్శి మరియు బీజేపీ తెలంగాణ రాష్ట్ర సహ ఇంచార్జ్ రేఖ శర్మ ఎంపీ ని ఢిల్లీ లోని వారి స్వగృహంలో కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలపి పూల బోకె అందించి పట్టు కండువాతో సన్మానించిన బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు కోలన్ శంకర్ రెడ్డి మాజీ సింగల్ విండో చైర్మెన్ , రంగా రెడ్డి జిల్లా, వారి బృందము తో ప్రత్యేక సమావేశం నిర్వహించి పార్టీ అంశాల పై మాట్లాడారు నేతలు తెలంగాణ ప్రజలతో చేరువగా ఉండి కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ ల చీకటి ఒప్పందాలు ప్రచారం చేయాలి అని అన్నారు

బెల్లంపల్లి డిప్యూటీ తాహసిల్దార్ హమీద్ బదిలీ...



బెల్లంపల్లి (డికే చాటింపు)బెల్లంపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం లో డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న హమీద్,డిప్యూటేషన్ పై మంచిర్యాల కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయం లోని సిబ్బంది హమీద్ ను ఘనంగా సన్మానించి, వీడుకోలు పలికారు.డిప్యూటీ తహసీల్దార్ హమీద్ తన విధులను సక్రమంగా నిర్వహించి, ప్రజలతో మంచి సంబంధాలు కొంసాగించారని సిబ్బంది పేర్కొన్నారు.

దివ్యాంగుల సాధికారత కృషికి రాష్ట్ర స్థాయి పురస్కారాల కొరకు దరఖాస్తుల స్వీకరణ: జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్...



బెల్లంపల్లి (డికే చాటింపు) దివ్యాంగుల అభ్యున్నతి, సాధికారతకు విశేష కృషి చేసిన వ్యక్తులు,సంస్థలకు ప్రభుత్వం అందించే రాష్ట్ర స్థాయి పురస్కారాల కొరకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందని, ఈ సందర్భంగా దివ్యాంగుల అభ్యున్నతి, సాధికారత కోసం విశేష కృషి చేసిన ఉత్తమ వ్యక్తులు స్వచ్ఛంద సంస్థలకు రాష్ట్ర స్థాయి పురస్కారాలను ప్రధానం చేసి సత్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు, సేవకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ పురస్కారాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు విధానం, నమూనా, పురస్కారాలకు సంబంధించిన పూర్తి మార్గదర్శకాల కొరకు అధికారిక వెబ్‌సైట్ https://depwdsctgp.telangana.gov.in లో సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలోని అర్హులైన వ్యక్తులు, సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నిర్దేశిత నమూనాలో అవసరమైన ధృవీకరణ పత్రాలను జతచేసి ఈ నెల 16వ తేదీలోగా జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

(డీకే చాటింపు,చార్మినార్):
దీపావళి సందర్భంగా చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మ వారిని శనివారం దర్శించుకున్న బిసి కమిషన్ చైర్మన్ జి. నిరంజన్, సభ్యులు తిరుమలగిరి సురేందర్,బాలలక్ష్మి రంగు.



శేర్ లింగంపల్లి అధ్యక్షునిగా తాళ్లబత్తుల సాయి ప్రసాద్ ని నియమించిన అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొలే జగన్నాథం



ఎల్బీనగర్, (డీకే చాటింపు): ది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో శేర్ లింగంపల్లి అధ్యక్షునిగా తాళ్లబత్తుల సాయి ప్రసాద్ ని నియమించుట జరిగినది అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొలే జగన్నాథం వారికి నియామక పత్రము ఇవ్వడం జరిగినది దీనికి సహకరించిన చెప్పాడా చందు గారు విశ్వబ్రాహ్మణ సంఘం విజయవాడ వైస్ ప్రెసిడెంట్ గా వారి సహకారంతో ఇవ్వడం జరిగినది దీనికి సహకరించిన రాష్ట్ర కమిటీ మండల కమిటీ జిల్లా కమిటీ మహిళా కమిటీ వీరు వారికి శుభాకాంక్షలు తెలియజేసినారు జై విశ్వకర్మ

ఇందిరమ్మ గృహాలను సందర్శించిన నగర మేయర్, హౌసింగ్ డిఎం



నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 7 (డీకే చాటింపు):దీపావళి పండగ పురస్క రిశీచుకొని మా ఇందిరమ్మ ఇండ్లను శనివారం సాయంత్రం సందర్శించి కొత్త ఇంట్లో పండగ జరుపుకోవాలని నగర మేయర్ ఉమారాణి జిల్లా రెవెన్యూ అధికారి హౌసింగ్ బోర్డ్ జిల్లా మేనేజర్ గీత కోరారు. మా ఇందిరమ్మ ఇల్లు గురించి లబ్ధిదారులకు ముచ్చటించారు. సీతారాం నగర్ కాలనీ సమీపంలోని శ్రీ సాయి నగర్ లో తాటి దివ్య గృహాన్ని సందర్శించారు. నగర కమిషనర్ దిలీప్ కుమార్ కార్పొరేటర్ పవన్ కుమార్ తదితరులు కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్చార్జ్ జె రమేష్, హౌసింగ్ డిప్యూటీఈ ఈ రాజేశ్వరి,వార్డు ఆఫీసర్ మహేందర్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరాటే రమేష్ తదితరులు ఉన్నారు.

పండగ వేల ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల రద్దీ

నిజామాబాద్ ప్రతినిధి నవంబర్ 7 (డీకే చాటింపు):దీపావళి పండగ సందర్భంగా శనివారం నిజాంబాద్ బస్టాండ్ రైల్వే స్టేషన్ ప్రయాణికులతో సందడి నెలకొంది. దీపావళి పండుగ ఆదివారం రావడంతో శనివారం మధ్యాహ్నం వరకు ఆఫీస్ వేళలు ముగించుకుని దూర ప్రాంతాల ప్రయాణికులు హడావిడిగా బస్టాండ్ చేరుకొని బస్సులో కొర కు వేచి ఉన్నారు. ప్రయాణికులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా బస్సుల సౌకర్యం కల్పిస్తున్న డిపో మేనేజర్ రమణ ఇన్స్పెక్టర్ జనాబాయి తెలిపారు. రాత్రిపూట ప్రయాణికుల కూడా ఇలాంటి ఇకపోతే పోలీసు సిబ్బంది కూడా సహకరిస్తున్నారు ఈ సందర్భంగా తెలిపారు. బస్సు ప్రయాణమే సురక్షితమని ప్రైవేట్ వాహనాల లో ప్రయాణం ప్రస్తుతం కాదని అన్నారు. బస్సు మహిళలకు ఉచిత సౌకర్యం కల్పిస్తుందని అలాగే విద్యార్థులకు జర్నలిస్టులకు నెలవారి పాసులు సౌకర్యం ఉందని వివరించారు.



సరళా సాగర్ ప్రాజెక్టు..!

వరంగల్, : తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లా మదనాపూర్ మండలంలోని చిన్నవాగు (ఊకచెట్టు వాగు)పై ఉన్న సరళా సాగర్ ప్రాజెక్టు సాధారణ ఆనకట్టలకు భిన్నమైనది. గేట్లు ఎత్తాల్సిన అవసరం లేకుండా, విద్యుత్ సహాయం లేకుండా కేవలం గాలి?నీటి పరస్పర చర్యతో ఆటోమేటిక్‌గా పనిచేసే ఈ వ్యవస్థ ఇప్పటికీ ఇంజనీర్లను ఆశ్చర్యపరుస్తోంది. ఇది స్థానిక వనరులు, విదేశీ సాంకేతిక జ్ఞానం, భౌతిక శాస్త్ర సూత్రాల సమ్మేళనంగా నిలుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లా మదనాపూర్ మండలంలోని చిన్నవాగు (ఊకచెట్టు వాగు)పై ఉన్న సరళా సాగర్ ప్రాజెక్టు సాధారణ ఆనకట్టలకు భిన్నమైనది. గేట్లు ఎత్తాల్సిన అవసరం లేకుండా, విద్యుత్ సహాయం లేకుండా కేవలం గాలి?నీటి పరస్పర చర్యతో ఆటోమేటిక్‌గా పనిచేసే ఈ వ్యవస్థ ఇప్పటికీ ఇంజనీర్లను ఆశ్చర్యపరుస్తోంది. ఇది స్థానిక వనరులు, విదేశీ సాంకేతిక జ్ఞానం, భౌతిక శాస్త్ర సూత్రాల సమ్మేళనంగా నిలుస్తుంది. 1940 చివరలో వనపర్తి సంస్థానాధీశులు రాజా రామేశ్వం రావు ఈ ప్రాజెక్టును రూపొందించారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో సైఫన్ టెక్నాలజీని చూసిన తర్వాత, దానిని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అనుసరించారు. తల్లి సరళాదేవి పేరు మీద ఈ ఆనకట్టకు పేరు పెట్టారు. 1949లో పునాదులు వేయబడి 1959లో పూర్తయిన ఈ ప్రాజెక్టు స్వాతంత్ర్యానంతర కాలంలోనే సాగునీటి రంగంలో కొత్త మార్గం చూపింది. ఇది కేవలం నీటి నిల్వ కాకుండా, మానవ ప్రమేయం లేని ఆటోమేటిక్ వ్యవస్థగా రూపొందింది.సాధారణ ఆనకట్టల్లో గేట్లు తెరిచి మూయాల్సి వస్తుంది. కానీ ఇక్కడ క్యూ ఆకారంలోని గొట్టాలు (సైఫన్లు) అమర్చబడ్డాయి. ఇవి ఫిజిక్స్‌లోని వాక్యూమ్ సూత్రం మీద ఆధారపడి పనిచేస్తాయి.

482 కోట్ల ఖర్చులకు 38 వేల కోట్ల పెట్టుబడులు

న్యూఢిల్లీ, : భారత విదేశాంగ విధానం, ఆర్థిక దౌత్యంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలు ఎప్పుడూ చర్చనీయాంశంగానే ఉంటూ వచ్చాయి. తాజాగా ఈ పర్యటనల కోసం ప్రభుత్వం చేసిన ఖర్చు, అదే కాలంలో దేశంలోకి వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల మధ్య ఉన్న ఆసక్తికరమైన నిష్పత్తిని రాజ్యసభలో వెల్లడించిన లెక్కలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. 2021 నుంచి 2025 మధ్య కాలంలో ప్రధాని పర్యటనల కోసం వెచ్చించిన ప్రతి రూపాయికి , దేశానికి సుమారు 66వేల రూపాయల ఎఫ్‌డీఐ లభించినట్టు ఈ లెక్కలు చెబుతున్నాయి. రాజ్యసభలో సమర్పించిన సమాచారం ప్రకారం, ఏప్రిల్ 2021 నుంచి డిసెంబర్ 2025 మధ్య కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల కోసం ప్రభుత్వం మొత్తం 482.92 కోట్లు ఖర్చు చేసింది. ఇదే కాలంలో భారత్‌కు అందిన మొత్తం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 381.8 బిలియన్ డాలర్లు. భారత కరెన్సీలోకి మార్చి చూస్తే మొత్తం పెట్టుబడుల విలువ దాదాపు 31, 69లక్షల కోట్లు అవుతుంది. ఈ రెండు లెక్కలు చూస్తే ప్రధాని పర్యటనలపై పెట్టిన ప్రతి ఒక రూపాయి ఖర్చుకు దేశానికి 65, 620 రూపాయలు పెట్టుబడిగా వచ్చినట్టు స్పష్టమవుతోంది. కరోనా మహమ్మారి తర్వాత అంతర్జాతీయ దౌత్య సంబంధాలు మళ్లీ పుంజుకోవడంతో ప్రధాన పర్యటనల ఖర్చు కూడా క్రమంగా పెరుగుతూ వచ్చింది. 2021లో మూడు పర్యటనల ఖర్చు రూ. 36.12. 2022లో ఏడు పర్యటనలు చేశారు.

బరి తెగించిన విద్యాసంస్థలు!?

హైదరాబాద్, : ఇది మామూలు మోసం కాదు. వాళ్లు మామూలు వ్యక్తులు కాదు. చేసిన పన్నాగం అంతకుమించిన స్థాయిలో ఉంది. వాళ్ళు ఏకంగా హైడ్రా రంగనాథ్ కే టోపీ పెట్టారు. హైదరాబాద్ నగరంలో ఆక్రమణలు లేకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను ఏర్పాటు చేసింది.. దీని ద్వారా చెరువులను.. కుంటలను.. నాలాలాను కాపాడే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో హైడ్రా వ్యవస్థ అత్యంత దూకుడుగా పని చేస్తోంది. ఇది మామూలు మోసం కాదు. వాళ్లు మామూలు వ్యక్తులు కాదు. చేసిన పన్నాగం అంతకుమించిన స్థాయిలో ఉంది. వాళ్ళు ఏకంగా హైడ్రా రంగనాథ్ కే టోపీ పెట్టారు. హైదరాబాద్ నగరంలో ఆక్రమణలు లేకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా అనే వ్యవస్థను ఏర్పాటు చేసింది.. దీని ద్వారా చెరువులను.. కుంటలను.. నాలాలాను కాపాడే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో హైడ్రా వ్యవస్థ అత్యంత దూకుడుగా పని చేస్తోంది. హైడ్రా కమిషనర్ గా రంగనాథ్ ఆక్రమణల విషయంలో ఉక్కు పాదం మోపుతున్నారు. ఏ మాత్రం దాన్ని కడుగు వేయకుండా ఆక్రమణలను పడగొడుతున్నారు. చెరువులను కాపాడుతున్నారు. ప్రకృతి వనరులను సంరక్షిస్తున్నారు.హైడ్రా రంగనాథ్ చేస్తున్న మంచి పనులను కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నారు. అక్రమార్కులు కోర్టులలో పిటిషన్లు దాఖలు చేసి.. ఆయన కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు. ప్రభుత్వ లక్ష్యం మీద నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. అక్రమార్కుల వ్యవహార శైలి ఇలా ఉంటే.. కార్పొరేట్ కాలేజీ నిర్వాహకుల తీరు మరో విధంగా ఉంది. వీరు ఏకంగా ఫైర్ ఎన్ఓసిపై రంగనాథ్ కే టోపీ పెట్టారు. సంతకాలు ఫోర్జరీ చేశారు. ఏకంగా ఇంటర్ బోర్డుకు సబ్మిట్ చేశారు. అధికారులు సంతకం ఫోర్జరీ జరిగిందని విచారణలో గుర్తించారు. ఆ ఎనిమిది కాలేజీలకు సంబంధించిన గుర్తింపును రద్దు చేయాలని ఇంటర్ బోర్డుకు ఇప్పటికే ఫిర్యాదు అందింది. హైడ్రా అడిషనల్ డైరెక్టర్ 8



కాలేజీ ల మీద లేక్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.బర్కత్పురా ప్రాంతానికి చెందిన హైందవి జూనియర్ కాలేజీ.. ఎస్ ఆర్ నగర్ కు చెందిన రేసోనన్స్ జూనియర్ కాలేజీ.. మెహదీపట్నం కి చెందిన ప్రియాంక జూనియర్ కాలేజీ.. విద్యానగర్ ప్రాంతానికి చెందిన మదర్స్ గర్ల్స్ జూనియర్ కాలేజీ.. చాంద్రాయణ గుట్ట ప్రాంతానికి చెందిన శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ.. చిక్కడపల్లికి చెందిన న్యూ ఎరా కాలేజీ.. శివరాంపల్లికి చెందిన షాహీన్ జూనియర్ కాలేజీ.. తెల్లాపూర్ ప్రాంతానికి చెందిన వశిష్ట జూనియర్ కాలేజీ నిర్వాహకుల మీద పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంకా 60 కాలేజీల ఎన్ఓసి లను కూడా క్రాస్ చెక్ చేస్తున్నట్టు పోలీసు అధికారులు ప్రకటించారు.హైదరాబాద్ నగరంలో ఫైర్ ఎన్ఓసి జారీ చేసే విషయంలో హైడ్రా అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. అన్ని నిబంధనలు పాటించిన కాలేజీలకు మాత్రమే ఎన్వోసీ ఇస్తోంది. కాలేజీ గుర్తింపు రద్దు అవుతుంది. అందువల్లే కాలేజీ యాజమాన్యాలు ఈ దుర్మార్గానికి పాల్పడ్డాయి. హైడ్రా రంగనాథ్ కు ఏకంగా టోపీ పెట్టిన ఈ కాలేజీ యాజమాన్యాల మీద కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కాలేజీ యాజమాన్యాల మీద ఇప్పటికే పోలీసులు కేసులు నమోదు చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ఉపక్రమిస్తున్నారు.

తెలంగాణ టీడీపీకి కొత్త అధ్యక్షుడు..!?



హైదరాబాద్, : గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఏ క్షణంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అక్కడ అన్ని రాజకీయ పార్టీలు సన్నాహాలు మొదలుపెట్టాయి కూడా. ఈ విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంది. మరోవైపు భారత రాష్ట్ర సమితి సైతం గట్టిగానే ప్రయత్నాలు చేయనుంది. బిజెపి సైతం బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాలని చూస్తోంది. సాధారణంగా గ్రేటర్ హైదరాబాద్ అంటే ఆంధ్ర సెటిలర్స్ ఎక్కువగా ఉంటారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఏ క్షణంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అక్కడ అన్ని రాజకీయ పార్టీలు సన్నాహాలు మొదలుపెట్టాయి కూడా. ఈ విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంది. మరోవైపు భారత రాష్ట్ర సమితి సైతం గట్టిగానే ప్రయత్నాలు చేయనుంది. బిజెపి సైతం బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాలని చూస్తోంది. సాధారణంగా గ్రేటర్ హైదరాబాద్ అంటే ఆంధ్ర సెటిలర్స్ ఎక్కువగా ఉంటారు. అందుకే అందరి దృష్టి వారిపై ఉంది. మరోవైపు జనసేన సైతం అభ్యర్థులను బరిలో దించి కీలక స్థానాలను కైవసం చేసుకోవాలని చూస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ పాత్ర ఎలా ఉండబోతుంది అనేది చర్చ. మొన్నటి సార్వత్రిక ఎన్నికలతో పాటు అంతకుముందు అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి పోటీ చేయలేదు. ఇప్పుడు గ్రేటర్ ఎన్నికల్లో సత్తా చాటాలని ఆ పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ముందుగా తెలంగాణలో పార్టీ అధ్యక్ష పదవి భర్తీ చేసి.. బలోపేతంపై ఫుల్ ఫోకస్ పెట్టాలన్నది ఆలోచనగా తెలుస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికలతో పాటు సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు. మొన్నటి స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బరిలో దిగలేదు. కానీ ఆ పార్టీ సానుభూతిపరులు కొన్నిచోట్ల పోటీ చేసి విజయం అందుకున్నారు. అయితే ఎందుకో తెలంగాణ టిడిపి విషయంలో చంద్రబాబు దూకుడుగా నిర్ణయాలు తీసుకోలేదు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి అక్కడ అన్ని రాజకీయ పార్టీలు టిడిపి వైపు ఆశగా ఎదురు చూసేవి. కానీ తెలంగాణ సెంటిమెంట్ పుణ్యమా అని టిడిపి విషయంలో జరిగిన విష ప్రచారం కూడా ఎక్కువ. టిడిపి పోటీ చేసిన ప్రతిసారి కెసిఆర్ చంద్రబాబును బూచిగా చూపి లాభపడ్డారు. దీనిని గ్రహించిన చంద్రబాబు 2023 ఎన్నికల్లో పూర్తిగా పోటీ చేయలేదు. అప్పుడు భారత రాష్ట్ర సమితి ఓడిపోయింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో.. మళ్లీ బీఆర్ఎస్ ఓడిపోయింది. అంటే చంద్రబాబు పై ఉన్న వ్యతిరేక ప్రచారాన్ని కెసిఆర్ అంతకు ముందు క్యాష్ చేసుకున్నారన్నమాట.తెలంగాణలో సెంటిమెంట్ అనేది పూర్తిగా కనుమరుగయ్యింది. ప్రస్తుతం అభివృద్ధి అజెండాను తెలంగాణ ప్రజలు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. అందుకే టిడిపి బలోపేతానికి ఇదే సరైన సమయం అని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ముందుగా తెలంగాణ టిడిపి అధ్యక్ష బాధ్యతలను భర్తీ చేయాలని చూస్తున్నట్లు సమాచారం. తెలంగాణలో పార్టీని యాక్టివ్ చేస్తే చాలా మంది నేతలు ఆ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే మాజీ మంత్రి బాబు మోహన్, మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి పార్టీలో పని చేసేందుకు ముందుకు వచ్చారు. మీరే కాదు పదుల సంఖ్యలో నాయకులు తిరిగి టిడిపిలోకి క్యూ కట్టే అవకాశం ఉంది. చాలామంది చంద్రబాబుకు స్వచ్ఛందంగా టచ్ లోకి వస్తున్నారని కూడా తెలుస్తోంది.తెలంగాణ టిడిపి బాధ్యతలు తీసుకునేందుకు చాలా మంది నేతలు ఇప్పుడు ముందుకు వస్తున్నారు. భారత రాష్ట్ర సమితి నాయకత్వాన్ని విభేదిస్తూ బయటకు వచ్చారు కవిత. ఆమె సైతం టిడిపిలో పనిచేసేందుకు అప్పట్లో ముందుకు వచ్చారని ప్రచారం సాగింది. అయితే నందమూరి కుటుంబం నుంచి మహిళా నేతగా ఉన్న హరికృష్ణ కుమార్తె సుహాసిని సైతం ప్రస్తుతం ఉపాధ్యక్షురాలుగా ఉన్నారు. మరోవైపు నందమూరి తారకరత్న భార్య అలేఖ్య రెడ్డి సైతం బాధ్యతలు అప్పగిస్తే తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. బిసి వర్గానికి చెందిన అరవింద్ కుమార్ గౌడ్ సైతం పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఆశిస్తున్నారు. అయితే ముందుగా బలమైన నేతలను చేర్చుకొని తర్వాత అధ్యక్ష బాధ్యతలను అప్పగిస్తారని టిడిపిలో ఒక ప్రచారం ఉంది. మరి అందులో నిజం ఎంత ఉందో తెలియాలి.

జాతీయ ప్రయోజనాలే లక్ష్యంగా ధోవల్



న్యూఢిల్లీ, : అజిత్ ధోవల్.. జాతీయ భద్రతా సలహాదారు. భారత గూఢచార వ్యవస్థ ఇన్‌చార్జి. దేశ రక్షణే ధ్యేయంగా తన సర్వస్వం త్యాగం చేస్తున్నారు. ఎలాంటి ఆర్భాటాలు, ప్రచారం లేకుండా తన పని తాను చేసుకుపోతుంటారు. తాజాగా అజిత్ ధోవల్ గురించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఆయన పాత్రను మరోసారి స్పష్టం చేస్తున్నాయి. ఇవి కేవలం ప్రశంసలు కాకుండా, నిర్ణయాలు తీసుకునే స్థాయిలో ధోవల్‌పై ఉన్న విశ్వాసాన్ని, ఆయన పని తీరును ప్రతిబింబిస్తున్నాయి.అమిత్ షా 2014లో తన చీఫ్ సెక్రెటరీగా కూడా మొదటగా అజిత్ ధోవల్‌ను నియమించాలని భావించినట్లు తెలిపారు. ఇది ధోవల్‌పై ఉన్న అత్యధిక విశ్వాసాన్ని సూచిస్తుంది. సాధారణంగా చీఫ్ సెక్రెటరీ పదవి పరిపాలనా నైపుణ్యానికి సంబంధించినది. అయినా భద్రతా, గూఢచార రంగంలో అనుభవం ఉన్న వ్యక్తిని అలా పరిగణించడం, ఆయన సామర్థ్యం పరిపాలనా స్థాయిలోనూ విలువైనదిగా భావించబడిందని అర్థమవుతుంది.గుజరాత్‌లో వరుస బాంబు పేలుళ్లు జరిగిన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షాను పిలిచి అజిత్ ధోవల్‌ను రప్పించాలని ఆదేశించారు. కేవలం పేలుళ్లపై ఉపరితల విచారణ చేయకుండా, ఘటన వెనుక ఉన్న మూల కారణాలు, నెట్‌వర్క్‌లను గుర్తించాలని సూచించారు. ధోవల్ గుజరాత్‌కు వచ్చిన తర్వాత జరిగిన దర్యాప్తులో గుజరాత్ పేలుళ్లకు సంబంధించిన వారితోపాటు నీరియల్ బాంబ్ బ్లాస్ట్‌లకు కారకులను కూడా పట్టుకోగలిగారు. ఇది ఆయన పని తీరులోని లోతైన విశ్లేషణ, సమన్వయ సామర్థ్యాన్ని తెలియజేస్తుంది. సాధారణ పోలీసు విచారణ స్థాయిని మించి, బహుళ కేసుల మధ్య సంబంధాలను ఏర్పరచి ఫలితాలు సాధించిన ఉదాహరణగా ఇది నిలుస్తుంది.అమిత్ షా ధోవల్‌ను ఎలాంటి ప్రచారం చేసుకోని వ్యక్తిగా వర్ణించారు. ఆయన శక్తి అంటే ఫలితాలు సాధించడమే తప్ప, మీడియా లేదా ప్రజా దృష్టిలో తనను తాను ప్రదర్శించుకోవడం కాదని స్పష్టమవుతుంది. భద్రతా రంగంలో ఇలాంటి తక్కువ ప్రొఫైల్, అధిక ప్రభావం కలిగిన వ్యక్తులు అరుదు. ఇది ధోవల్‌ను వ్యక్తిగత ప్రచారం కంటే జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చే నాయకుడిగా చూపిస్తుంది.మొత్తంగా, అమిత్ షా వెల్లడించిన అంశాలు అజిత్ ధోవల్‌ను కేవలం అధికార పదవిలో ఉన్న వ్యక్తిగా కాకుండా, క్లిష్ట పరిస్థితుల్లో ఫలితాలు సాధించగల, ప్రచారం లేకుండా పని చేసే జాతీయ భద్రతా నిపుణుడిగా చిత్రీకరిస్తున్నాయి.

గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం కమలం, హస్తం వ్యూహాలు



హైదరాబాద్, : తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఎమ్మెల్సీ ఎన్నికల వేడి ప్రారంభం కాబోతోంది. హైదరాబాద్?రంగారెడ్డి మహబూబ్‌నగర్, అలాగే వరంగల్?ఖమ్మం?నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గాల స్థానాల గడువు 2027 మార్చి నాటితో ముగియనుండటంతో, కేంద్ర ఎన్నికల సంఘం మరో రెండు మూడు నెలల్లోనే కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియకు శ్రీకారం చుట్టేందుకు సమాయత్తమవుతోంది. రాజకీయ పార్టీల్లో అభ్యర్థుల ఎంపిక, ఓటర్ల నమోదు బాధ్యతలపై ముందస్తు చర్చలు జోరందుకున్నాయి. సాధారణంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోరు అనగానే కేవలం ఓటింగ్ కాకుండా, దానికి ముందు ఓటర్లుగా పట్టభద్రులను సంతృప్తికరంగా నమోదు చేయించడమే అభ్యర్థి సగానికి పైగా గెలుపును నిర్ణయిస్తుంది. దీంతో ప్రధాన పార్టీలు రంగంలోకి దిగకముందే ఆశావహులు తమ స్థాయిలో గ్రౌండ్ వర్క్ ప్రారంభించారు.పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలు అసెంబ్లీ లేదా లోక్‌సభ ఎన్నికల తరహాలో ఉండవు.

ప్రతి ఆరేళ్లకు ఒకసారి పాత ఓటర్ల జాబితా రద్దయి కొత్తగా ఫారం-18 ద్వారా ఓటర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఏ పార్టీ అయితే ముందుగానే తమ అభ్యర్థిని ఖరారు చేస్తుందో, ఆ నాయకుడే సొంత వ్యయంతో, నెట్‌వర్క్‌తో పట్టభద్రులతో ఫారాలు పూర్తి చేయించి ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తారు. ఓటర్ల నమోదులో అధికృత సాధించిన అభ్యర్థికే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓట్లు పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే నోటిఫికేషన్ రాకముందే టికెట్ ఆశిస్తున్న నాయకులు డిగ్రీ కళాశాలలు, ఉద్యోగుల సంఘాలు, ఐటీ కంపెనీలు , సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల వేదికగా తమ ప్రచార పర్వాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.

అధికార కాంగ్రెస్ పార్టీలో ఈసారి అభ్యర్థుల పోటీ తీవ్రంగా ఉంది. సామ రామ్మోహన్ రెడ్డి వంటి యువ నేతలు పోటీకి రెడీ అవుతున్నారు. మరోవైపు, ఉపఎన్నికలో గెలిచిన తీన్మార్ మల్లన్న మళ్లీ పోటీకి ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. తన సోషల్ మీడియా నెట్‌వర్క్, గ్రాడ్యుయేట్ గ్రూపులతో పాటు గతంలో సంపాదించిన ఓటు బ్యాంకును నిలబెట్టుకోవడానికి ఆయన క్షేత్రస్థాయిలో కసరత్తు మొదలుపెట్టారు. మరోవైపు భారతీయ జనతా పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. పట్టభద్రులు, పట్టణ ప్రాంత విద్యావంతులు, ఉద్యోగులు సాంప్రదాయకంగా తమకే అనుకూలంగా ఉంటారనేది బీజేపీ నమ్మకం. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ స్థానంలో గతంలో ఎన్. రామచందర్‌రావు విజయం సాధించిన చరిత్ర ఉండటంతో, ఈ సీటును తిరిగి కైవసం చేసుకోవాలని కమలం పార్టీ పట్టుదలతో ఉంది. సీనియర్ నాయకులతో పాటు యువ మోర్చా, విద్యార్థి సంఘాల రికార్డు ఉన్న నాయకులు ఈ సీటు నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. బీజేపీ సైతం ఓటర్ల నమోదు ప్రారంభమయ్యే నాటికే అధికారికంగా లేదా సూచనప్రాయంగా అభ్యర్థులను ప్రకటించి ఫీల్డ్‌లోకి దించాలని భావిస్తోంది.ఈ మొత్తం సమీకరణాల్లో బీఆర్ఎస్ పార్టీ వైఖరి ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. శాసనసభ, లోక్‌సభ ఎన్నికల అనంతరం గులాబీ పార్టీ తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోంది. అయితే పట్టభద్రుల ఓటర్లలో మళ్లీ పట్టు సాధించకపోతే అర్బన్ ఓటర్లలో పార్టీ ప్రభావం తగ్గిపోతుందనే ఆందోళన బీఆర్ఎస్ అధిష్టానంలో ఉంది. మరి బీఆర్ఎస్ తరపున పోటీ ఉంటుందా లేదా అంటే.. కచ్చితంగా అభ్యర్థులను నిలబెట్టక తప్పని పరిస్థితి. అయితే అధికార కాంగ్రెస్, దూకుడు మీదున్న బీజేపీని తట్టుకుని, ఆర్థికంగా, యంత్రాంగ పరంగా ఓటర్ల నమోదు ప్రక్రియను భుజాన వేసుకునే బలమైన అభ్యర్థిని వెతకడమే బీఆర్ఎస్‌కు పెద్ద పరీక్షగా మారింది. వాట్సాప్ గ్రూపులు, యూట్యూబ్ ఛానెళ్లు, ఫేస్‌బుక్ ఐటీ కమ్యూనిటీలలో ఇప్పటికే ఓటర్ల నమోదు అవగాహన ప్రచారాలు మొదలయ్యాయి. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, ఉద్యోగుల పీఆర్సీ, పెన్షన్ సవరణలు వంటి అంశాలు ప్రధాన ఎన్నికల అజెండాగా మారనున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు రంగానికి చెందిన నిరుద్యోగ పట్టభద్రులు ఎటువైపు మొగ్గు చూపుతారనే అంశం గెలుపోటములను నిర్ణయించనుంది. రాబోయే మార్చి నాటికి ముగిసే ఈ రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ ఎన్నికలు కేవలం ఇద్దరు ఎమ్మెల్సీలను ఎన్నుకోవడమే కాకుండా, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనపై పట్టభద్రుల తీర్పుగా, బీజేపీ అర్బన్ ఇమేజ్‌కు సవాలుగా, అలాగే బీఆర్ఎస్ పుంజుకునేందుకు లభించే అవకాశంగా మారనున్నాయి. ఓటర్ల నమోదు నాటికే అభ్యర్థులను ఖరారు చేసి వ్యూహాత్మకంగా అడుగులు వేసే పార్టీకే విజయావకాశాలు మెండుగా ఉంటాయని అనుకోవచ్చు.

దాదాపు 1.42 లక్షల ఫ్లాట్లు

హైదరాబాద్: వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ఒకవైపు రికార్డు స్థాయిలో కొత్త ప్రాజెక్టుల ప్రారంభం కొనసాగుతుండగానే, మరోవైపు అమ్ముడుపోని ఇళ్ల సంఖ్య ఆందోళనకర స్థాయికి చేరుకుంది. ప్రముఖ రియల్ ఎస్టేట్ డేటా అనాసిస్ సంస్థ క్రిమ్యాట్రిక్స్' విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం, భాగ్యనగరంలో కొత్త ఫ్లాట్ల లాంచ్‌లు ఏకంగా 120 శాతం పెరిగినప్పటికీ? మార్కెట్లో దాదాపు 1.42 లక్షల ఫ్లాట్లు కొనుగోలుదారులు లేక అమ్ముడుపోకుండా మిగిలిపోయాయని సంచలన విషయాలు వెల్లడించింది.

నగరంలో ముఖ్యంగా గచ్చిబౌలి, తెల్లాపూర్, కోకాపేట, ఇతర పశ్చిమ నగర పరిసరాల్లో లగ్జరీ, హై-రైజ్ ప్రాజెక్టులను బిల్డర్లు భారీగా మార్కెట్లోకి తీసుకొచ్చారు. అయితే, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు , ఐటీ రంగానికి చెందిన నియామకాల మందగమనం వల్ల ప్రాథమిక కొనుగోలుదారైన ఐటీ ఉద్యోగుల నుంచి కొనుగోలు వేగం ఆశించిన స్థాయిలో లేకపోవడమే ఈ ఇన్వెంటరీ పెరిగిపోవడానికి ప్రధాన కారణమని విశ్లేషకులు చెబుతున్నారు.

ప్రాజెక్టులను వేగంగా ప్రారంభించడం, భూముల ధరలు అమాంతం పెరగడం వల్ల బిల్డర్లు సరఫరాను విపరీతంగా పెంచేసినప్పటికీ, దానికి తగినట్లుగా డిమాండ్ పుంజుకోకపోవడంతో ఈ వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తోంది. ఇది ప్రాజెక్టులు నిర్మిస్తున్న డెవలపర్లపై ఆర్థిక భారంగా మారడంతో పాటు, భవిష్యత్తులో ధరల స్థిరీకరణకు లేదా కొత్త లాంచ్‌ల నెమ్మదించడానికీ దారితీసే అవకాశాలు ఉన్నాయి.

అయితే, రాత్రికి రాత్రే ఇళ్లు అమ్ముడుపోకపోవడం వల్ల క్రమంగా మార్కెట్ కొనుగోలుదారుల అనుకూల మార్కెట్ గా మారే అవకాశం ఉందని మార్కెట్ రంగానికి చెందిన భావిస్తున్నారు. బిల్డర్లు నిల్వ ఉన్న ఇన్వెంటరీని వదిలించుకునేందుకు ప్రాజెక్టుల ధరలను స్థిరీకరించడం, సడలింపులు ఇవ్వడం లేదా నూతన ఆఫర్లు ప్రకటించడం ద్వారా రాబోయే రోజుల్లో కొనుగోలుదారులను ఆకర్షించేందుకు వ్యూహాలు మార్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. విపరీతంగా కొత్త ప్రాజెక్టులు ప్రారంభమై, అమ్ముడుపోని ఇళ్లు లేదా ప్లాట్ల సంఖ్య భారీగా



పేరుకుపోయిన ప్రాంతాల్లో కొత్తగా పెట్టుబడులు పెట్టడం తీవ్ర రిస్క్‌తో కూడుకున్న పని. ఇన్వెంటరీ ఎక్కువగా ఉన్న ఏరియాల్లో డెవలపర్లు సేల్స్ కోసం ధరలను తగ్గించడమో లేదా నిలకడగా ఉంచడమో చేయాల్సి వస్తుంది. దీనివల్ల రీసేల్ మార్కెట్‌లో ప్రాపర్టీని అమ్మాలనుకున్నప్పుడు సరైన కొనుగోలుదారులు లభించక, ఆస్తి నామ్‌కేవాస్తేగా మిగిలిపోయి పెట్టుబడి లాక్ అయిపోయే ప్రమాదం ఉంది. దీనికి భిన్నంగా? కొత్త లాంచ్‌లు తక్కువగా ఉండి, కొనుగోలుదారుల డిమాండ్ నిరంతరం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను ఎంచుకోవడం ద్వారా వేగవంతమైన క్యాపిటల్ అప్రిషియేషన్ సాధించవచ్చు. ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్న ఐటీ, కమర్షియల్ కారిడార్లు, మౌలిక వసతులు వేగంగా విస్తరిస్తున్న ప్రాంతాల్లో అబ్సార్ప్షన్ రేట్ ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ ఆస్తులకు స్థిరమైన గిరాకీ ఉండటమే కాకుండా అద్దె ఆదాయం, అత్యవసర వేళల్లో రీసేల్ లిక్విడిటీ తక్షణమే లభిస్తాయి. అందుకే తెలివైన ఇన్వెస్టర్లు ప్రకటనలు, ఆకర్షణీయమైన ఆఫర్లను చూసి భావోద్వేగంతో నిర్ణయాలు తీసుకోకుండా? మార్కెట్ డేటా, ఇన్వెంటరీ నివేదికలను క్రమం తప్పకుండా విశ్లేషిస్తారు. మార్కెట్లో సరఫరా కన్నా డిమాండ్ బలంగా ఉన్న ఏరియాలను గుర్తించి పెట్టుబడి పెట్టడమే రియల్ ఎస్టేట్‌లో నష్టాల బారి నుండి కాపాడుకుంటూ సురక్షితమైన ఆర్థిక వృద్ధిని సాధించేందుకు మార్గం.

జీవనోపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు..

సంగారెడ్డి, : తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం తీవ్రమైన వలసల సంక్షోభంతో అల్లాడుతోంది. వర్షాలు లేకపోవడం, కరెంటు కోతలతో పంటలు ఎండిపోవడం, స్థానికంగా ఉపాధి అవకాశాలు కరువవడంతో వేలాది మంది గిరిజన కుటుంబాలు పొట్టకూటి కోసం వలస బాట పడుతున్నాయి. పిల్లా జెల్లలతో ఎద్ద బండ్లు, ట్రాక్టర్లపై సాగే ఈ వలసలు "బండి వెనక బండి కట్టి" అనే చైతన్య గీతికను గుర్తుకు తెస్తున్నాయి. తరాలు మారినా, ప్రభుత్వాలు మారినా ఈ వలసల విపత్తుకు కళ్లెం వేయలేకపోవడం ప్రభుత్వాల వైఫల్యాన్ని స్పష్టం చేస్తోంది. నారాయణఖేడ్ నియోజకవర్గంలో 167 రెవెన్యూ గ్రామాలు, 218 తండాలు ఉన్నాయి. సుమారు 70 వేల మంది ప్రజలు నివసిస్తున్నారు. స్థానికంగా ఉపాధి లేకపోవడంతో, ప్రతి ఏటా చెరుకు కోత సీజన్ వచ్చిందంటే చాలు, తండాలు ఖాళీ అవ్వాల్సిందే. వృద్ధులు, చదువుకుంటున్న పిల్లలు తప్ప మరెవరూ కనిపించరు. కొందరు తమ పిల్లలను బడి మాన్పించి మరీ తమతో పాటు వలసకు తీసుకువెళ్తున్నారు. చక్కెర కర్మాగారాలు తెరుచుకునే సమయంలో, దళారుల ద్వారా ముందే అడ్వాన్సులు తీసుకుని కుటుంబాలతో సహా వలస వెళ్తుంటారు. నారాయణఖేడ్ గిరిజనులది ప్రధానంగా వర్షాధారిత వ్యవసాయం. వర్షాలు సక్రమంగా పడకపోవడం, ఉన్న కొద్దిపాటి భూమిలో పంటలు వేసినా కరెంటు సమస్యలు, వాతావరణ పరిస్థితులు తీవ్ర భారాన్ని మోపుతున్నాయి. దీనితో చేతినిండా పనిలేక, అప్పుల పాలై, బతుకు దెరువు కోసం వలసలు అనివార్యమవుతున్నాయని గిరిజనులు వాపోతున్నారు."మాకు ఏమీ లేవు. నీళ్లు బారట్లేదు. పొలాలు ఎండిపోతున్నాయి. 70 సంవత్సరాల వయసులో కూడా నేను చెరుకు కొట్టడానికి వెళ్తున్నాను. ఇక్కడ ఫ్యాక్టరీ లేదు, ఏదీ లేదు. మాకు తినడానికి కూడా లేవు" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు సమస్యలు వానాకాలంలోనూ, ఎండాకాలంలోనూ తమను వేధిస్తున్నాయని, అందుకే పిల్లలతో సహా చెరుకు కోతకు వెళు్నామని మరొక గిరిజనుడు పేర్కొన్నారు. జహీరాబాద్, సంగారెడ్డి జిల్లాల నుంచే కాకుండా, కర్ణాటక, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాలకు సైతం ఈ వలసలు సాగుతున్నాయి. వలస వెళ్లిన చోట కొన్నిసార్లు ప్రమాదాల బారిన పడుతున్నామని, అప్పుడు తమ కుటుంబాలు దిక్కు లేకుండా తయారవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వలస బాట పట్టిన వారంతా వచ్చే ఏడాది మార్చి నాటికి సొంతూళ్లకు చేరుకుంటారు. ప్రజల ఆశ ఒక్కటే. "ఈ వలసల నివారణ కోసం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి. మా ఎమ్మెల్యే గారు, ఎంపీ గారు చొరవ తీసుకొని పరిశ్రమలు ఏర్పాటు చేసి తక్షణమే నివారణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాం. మాకు స్థానికంగా జీవనోపాధి కల్పిస్తే ఇక్కడే పనులు చేసుకుంటాం" అని తండావాసులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. స్థిరమైన ఉపాధి అవకాశాలు, వ్యవసాయానికి సరైన మద్దతు లేకపోవడం నారాయణఖేడ్ గిరిజనుల జీవితాలను అగమ్యగోచరంగా మార్చుతోంది.

హైదరాబాద్ రవాణా ముఖచిత్రంలో భారీ మార్పులు

హైదరాబాద్: మెట్రో నగరాలలో ట్రాఫిక్ రద్దీ పెద్ద సమస్యగా మారింది. నగరాల సుందరీకరణ, ప్రయాణ సౌలభ్యం కోసం ప్రభుత్వాలు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాయి. అయితే.. క్షేత్రస్థాయి పరిస్థితులు, వ్యయ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలు కొన్ని ప్రాజెక్టులకు ఇబ్బందికరంగా మారుతున్నాయి. తాజాగా హైదరాబాద్ లో అత్యంత రద్దీ ప్రాంతమైన కేబీఆర్ పార్క్ పరిసరాల్లో చేపట్టాల్సిన ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణ ప్రణాళికలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ పలు మార్పులు చేసింది.గతంలో ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం, కేబీఆర్ పార్క్ చుట్టూ దాదాపు రూ.1,090 కోట్ల వ్యయంతో ఏడు అండర్‌పాస్‌లు, ఏడు ఫ్లైఓవర్లను నిర్మించాలని నిర్ణయించారు. అయితే.. నగరంలో మారుతున్న ట్రాఫిక్ అవసరాలు, స్థానిక భౌగోళిక పరిస్థితులు, వ్యయ నియంత్రణను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టుల రూపురేఖలను పూర్తిగా మార్చేశారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ, స్పెషల్ ఆఫీసర్ జయేష్ రంజన్ అధ్యక్షతన జరిగిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు.కొత్త ప్రణాళికల ప్రకారం, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుంచి ముఫ్కంజా ఇంజనీరింగ్ కాలేజీ వరకు రూ.715.16 కోట్ల అంచనా వ్యయంతో సరికొత్త స్టీల్ బ్రిడ్జి నిర్మించనున్నారు. దీనివల్ల గతంలో ప్రతిపాదించిన బంజారాహిల్స్ నుంచి ఎన్ఎఫ్‌సీఎల్ జంక్షన్ వద్ద 2-లేన్ సింగిల్ వే ఫ్లైఓవర్, టీవీ9 జంక్షన్ వద్ద అండర్‌పాస్‌లు వంటి అనేక పనులను రద్దు చేశారు. ఈ మార్పుల వల్ల గతంలో కేఎన్ఆర్ కన్స్ట్రక్షన్స్‌కు ఇచ్చిన కాంట్రాక్ట్ అగ్రిమెంట్‌ను రద్దు చేశారు. అంతేకాక, ఆ ఏజెన్సీ చెల్లించిన డిపాజిట్లను వెనక్కి ఇవ్వాలని నిర్ణయించారు.మొత్తం ప్రాజెక్టును రెండు ప్యాకేజీలుగా విభజించి పనులను వేగవంతం చేయాలని కమిటీ భావిస్తోంది. ప్యాకేజీ-1 పరిధిని జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ జంక్షన్ నుంచి ముర్గ జంక్షన్ వరకు స్టీల్ ఫ్లైఓవర్‌గా మార్చాలని నిర్ణయించారు. గతంలో రూ.580 కోట్లుగా అంచనా వేసిన ఈ ప్రాజెక్టు వ్యయాన్ని సవరిస్తూ, రూ.365.85 కోట్లకు కుదించారు. అలాగే రోడ్డు నంబర్-45 జంక్షన్, ఫిలింనగర్ జంక్షన్ ప్రాంతాల్లోని పనుల ప్రణాళికను కూడా మార్చారు.ప్యాకేజీ-2 కింద ముర్గ జంక్షన్ నుంచి ముఫ్కంజా కాలేజీ వరకు, బంజారాహిల్స్ రోడ్డు నంబర్-1కి అనుసంధానించే



రాంపుతో కూడిన స్టీల్ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. రూ.510 కోట్లుగా ఉన్న ఈ ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.349.31 కోట్లకు సవరించారు. ఈ రెండు ప్యాకేజీల నిర్మాణ పనులను ప్రస్తుతం మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ సంస్థకు అప్పగించాలని స్టాండింగ్ కమిటీ నిర్ణయించింది.కేవలం రవాణా రంగానికే కాకుండా, నగరంలోని ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి కూడా స్టాండింగ్ కమిటీ పెద్దపీట వేసింది. ఆరాంఘర్ ? జూపార్కు మార్గంలో 6-లేన్ గ్రేడ్ సెపరేటర్ నిర్మాణానికి రూ.799.74 కోట్ల సవరించిన అంచనాలను ఆమోదించారు. అలాగే ఒవైసీ హాస్పిటల్, బహదూర్‌పురా జంక్షన్ల వద్ద మల్టీలెవెల్ ఫ్లైఓవర్ల కోసం రూ.161 కోట్లు కేటాయించారు. మరోవైపు, జీహెచ్ఎంసీ పరిధిలోని చెరువుల పునరుద్ధరణ, డ్రైనేజీ వ్యవస్థల ఆధునికీకరణ, ఘన వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయించారు. చింతల్ చెరువుకు రూ.20 కోట్లు, రాంపల్లి చెరువు అభివృద్ధికి రూ.40 కోట్లు మంజూరు చేయడం ద్వారా జలవనరుల పరిరక్షణకు పెద్దపీట వేసినట్లైంది.

హైస్పీడ్ రైల్ కారిడార్ల చిచ్చు!

హైదరాబాద్: హైదరాబాద్ కేంద్రంగా ప్రతిపాదించిన హైస్పీడ్ రైల్ కారిడార్ల వ్యవహారం ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య రాజకీయ రగడకు కారణమవుతోంది. ఒకవైపు రాష్ట్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసి, భూసేకరణకు హడావుడి చేస్తుంటే.. మరోవైపు అలైన్‌మెంట్ ఇంకా ఖరారే కాలేదని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ పరిణామాలు కేవలం సాంకేతిక లోపాలా లేక రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న వ్యూహాలా అనే అనుమానాలకు తావిస్తున్నాయి.తెలంగాణ మీదుగా ముంబై, బెంగళూరు, చెన్నైలకు హైస్పీడ్ రైల్ కారిడార్ల ఏర్పాటు కోసం గతంలో రైల్వే అధికారులతో అనేక దఫాలు చర్చలు జరిగాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైన రైల్వే అధికారులు.. శంషాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలోని బహదూర్‌గూడలో రైల్ హబ్ కోసం 400 ఎకరాలు కేటాయించడాన్ని ప్రాథమికంగా ఖరారు చేసుకున్నారు. రాష్ట్ర కేబినెట్ సైతం దీనికి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది.అంతర్గతంగా మార్గాలను నిర్ణయించుకున్న అధికారులు, హలియా వంటి పలు ప్రాంతాల్లో ఎరుపు, తెలుపు రంగులతో మార్కింగ్‌లు కూడా చేశారు. తెలంగాణ పరిధిలో ముంబై-పుణే కారిడార్ 93 కిలో మీటర్లు, హైదరాబాద్-బెంగళూరు 205 కిలోమీటర్లు, హైదరాబాద్-చెన్నై 180 కిలోమీటర్ల చొప్పున మార్గాలను ప్రతిపాదించారు. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే పక్కనే వెళ్లేలా సవరణలు కూడా చేశారు. ఇదంతా సజావుగా సాగుతుందనుకున్న తరుణంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చేసిన ప్రకటన ఈ ప్రణాళికలన్నింటినీ ఒక్కసారిగా గందరగోళంలోకి నెట్టింది.కారిడార్ల అలైన్‌మెంట్ ఇంకా ఖరారు కాలేదని, భూసేకరణ చేయడం నిబంధనలకు విరుద్ధమని కేంద్ర మంత్రి స్పష్టం చేయడం వెనుక రాజకీయ కోణం స్పష్టంగా కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని, భూముల గుర్తింపు కోసం అధికారులను రంగంలోకి దించడం, దీనివల్ల ప్రజల్లో భయాందోళనలు తలెత్తడం రాజకీయంగా అధికార పార్టీకి ఇరుకును తెస్తోంది. క్షేత్రస్థాయిలో మార్కింగ్‌లు వచ్చిన తర్వాత, అసలు అలైన్‌మెంట్ ఖరారే కాలేదనడం కేంద్ర,

రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయ లోపాన్ని లేదా రాజకీయ లబ్ధి కోసమే ఉద్దేశపూర్వకంగా చేస్తున్న జాప్యాన్ని ఎత్తిచూపుతోంది.ఒకవైపు అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో తాము వేగంగా అడుగులు వేస్తుంటే, కేంద్రం మాత్రం నిబంధనల పేరుతో బ్రేకులు వేస్తోందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగా ముందుకు వెళ్తే సహించేది లేదనే సంకేతాలను కేంద్రం పంపుతోంది. మొత్తానికి, హైస్పీడ్ రైల్ కారిడార్ల అలైన్‌మెంట్ తకరారు కేవలం సాంకేతిక సమస్య కాస్తా రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున రాజకీయ రగడగా మారే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

సన్న బియ్యం ఎగుమతికి తెలంగాణ ప్రణాళికలు

హైదరాబాద్ , : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పండుతున్న మేలురకం సన్న బియ్యాన్ని అంతర్జాతీయ మార్కెట్లకు పరిచయం చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఆసియా, ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాల్లోని కొనుగోలుదారులతో దీర్ఘకాలిక సరఫరా ఒప్పందాలు కుదుర్చుకోవడంపై దృష్టి సారించింది. ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో జరిగిన 'అంతర్జాతీయ ప్రపంచ వరి సదస్సు (ఐడబ్ల్యుఆర్‌సీ) 2026'లో ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తన లక్ష్యాలను స్పష్టం చేసింది.ఈ సదస్సులో పాల్గొన్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ, తెలంగాణ బియ్యాన్ని నేరుగా కొనుగోలు చేసేందుకు ముందుకు రావాలని అంతర్జాతీయ రిటైలర్లు, ఫుడ్ కంపెనీలు, ఎగుమతిదారులను ఆహ్వానించారు. కేవలం దేశీయంగా మిగులు నిల్వలను నిర్వహించడమే కాకుండా, అంతర్జాతీయ మార్కెట్లలో అధిక విలువను సృష్టించడంపై దృష్టి సారించామని ఆయన వివరించారు. దేశీయ ఆహార భద్రతకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రణాళికలు అమలు చేస్తామని తెలిపారు.గత సీజన్‌లో తెలంగాణలో 18.5 మిలియన్ టన్నుల వరి ఉత్పత్తి జరిగిందని, ఇది దేశ మొత్తం ఉత్పత్తిలో దాదాపు 12 శాతమని స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు. విదేశీ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా అధిక నాణ్యత కలిగిన సన్న, మేలురకం బియ్యాన్ని బ్రాండెడ్, ట్రేసబుల్ (ఎక్కడ పండిందో గుర్తించే వీలున్న) పద్ధతిలో సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. గత ఏడాది ఫిలిప్పీన్స్‌కు 30,000 టన్నుల బియ్యాన్ని విజయవంతంగా ఎగుమతి చేసిన అనుభవంతో ఈ కొత్త ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు అధికారులు తెలిపారు.ఒకవైపు ప్రభుత్వం ఎగుమతులపై దృష్టి సారిస్తుండగా, మరోవైపు రాష్ట్రంలో సన్న బియ్యం ధరలు సామాన్యులకు



చుక్కలు చూపిస్తున్నాయి. 'సన్న బియ్యం' పీడీఎస్ పథకం కింద ప్రభుత్వం పెద్ద ఎత్తున ధాన్యం సేకరించడం, కొన్ని జిల్లాల్లో వరి సాగు తగ్గడం, ఎల్ నినో ప్రభావంపై ఆందోళనల కారణంగా బహిరంగ మార్కెట్‌లో బియ్యం లభ్యత తగ్గింది. దీంతో కొద్ది వారాల క్రితం కిలో రూ.70 ఉన్న సన్న బియ్యం ధర ఇప్పుడు రూ.80-82కి చేరింది. 25 కిలోల బస్తా ధర రూ.2,150 సమీపంలో పలుకుతోంది.ఇదే సమయంలో, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే సేకరణ వ్యయం అధికంగా ఉండటంతో ఎగుమతుల్లో పోటీని తట్టుకోలేకపోతున్నామని కొందరు మిల్లర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. థాయ్‌లాండ్, వియత్నాం నుంచి తక్కువ ధరకే బియ్యం అందుబాటులో ఉండటం మధ్యప్రాచ్యం, పశ్చిమాఫ్రికా మార్కెట్లలో భారత బియ్యంపై ప్రభావం చూపుతోందని వారు పేర్కొంటున్నారు. అయితే, దేశీయ అవసరాలు, రైతుల నుంచి ధాన్యం సేకరణకు తొలి ప్రాధాన్యం ఇస్తూనే ఎగుమతి అవకాశాలను అన్వేషిస్తామని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది.

రాజకీయాల కన్నా ప్రజా సంతృప్తి కీలకం

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయ తెరపై ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి వేస్తున్న ఎత్తులు, పైఎత్తులు ప్రత్యర్థులకు నిద్రలేకుండా చేస్తున్నాయి. రాజకీయ వ్యూహాల్లోనూ, మైండ్ గేమ్‌లోనూ తనదైన దూకుడు ప్రదర్శిస్తున్న రేవంత్.. పాలన విషయానికి వచ్చేసరికి మాత్రం అదే స్థాయిలో సక్సెస్ కాలేకపోతున్నారనే విమర్శలు క్షేత్రస్థాయి నుంచి గట్టిగా వినపడుతున్నాయి. ప్రభుత్వ మార్పుతో సరికొత్త సంచలనాలు వస్తాయని ఆశించిన సామాన్య ప్రజలు.. కనీసం గతంలో అందిన సంక్షేమ పథకాలైనా సక్రమంగా అందుతాయా లేదా అనే సందేహంలో పడిపోయారు.గత బీఆర్ఎస్ హయాంలో అమలులో ఉండి, ప్రజల దైనందిన జీవితంలో భాగమైన కొన్ని పథకాలు రేవంత్ రెడ్డి పాలనలో మందగించడం, అసలు అమలు కాకపోవడం ప్రధాన విమర్శలకు దారితీస్తోంది. కొత్తగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు అమల్లో సాంకేతిక, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న సమయంలో, పాత పథకాల పంపిణీలో సైతం ఆలస్యం జరగడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. ముఖ్యంగా రైతు సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి నిబంధనలు లేకుండా లభించిన రైతు బీమా పథకాలు.. కాంగ్రెస్ తెచ్చిన రైతు భరోసా పేరు మార్పుతో పాటు అంక్షలు పెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. సాగులో లేని భూములు, గుట్టలకు పెట్టుబడి సాయం కట్ చేస్తామని ప్రకటించినప్పటికీ, అసలైన రైతులకు వానాకాలం, యాసంగి పెట్టుబడి సహాయం అందించడంలో విపరీతమైన ఆలస్యం జరుగుతోందని ప్రతివక్షాలు, రైతు సంఘాలు మండిపడుతున్నాయి.పేద కుటుంబాల్లో పెళ్లిళ్లకు కొండంత అండగా నిలిచే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్' పథకాల పరిస్థితి కూడా దయనీయంగా మారింది. దరఖాస్తులు చేసుకుని నెలలు గడుస్తున్నా లబ్ధిదారులకు చెక్కులు అందడం లేదని, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది అప్లికేషన్లు పెండింగ్‌లో పడిపోయాయని విమర్శలు వస్తున్నాయి.



ప్రభుత్వం తులం బంగారం ఇస్తామని ఎన్నికల వేళ హామీ ఇచ్చినప్పటికీ, పాత ఆర్థిక సహాయం రూ. 1,00,116 అందించడంలోనే నత్తనడక నడవడం ఆర్థిక లోటును తేటతెల్లం చేస్తోంది. రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర ఆర్థిక లోటు, భారీ రుణభారం కారణంగానే సంక్షేమ పథకాలకు సకాలంలో నిధులు విడుదల చేయలేకపోతున్నామని పాలకపక్షం సమర్థించుకుంటున్నప్పటికీ.. ప్రజలకు మాత్రం లబ్ధి వేగంగా అందడం లేదనేది వాస్తవం. బీఆర్ఎస్ హయాంలో లోపాలున్నప్పటికీ పథకాలు నిరంతరాయంగా అందేవని, కానీ ఇప్పుడు నిధుల కొరత సాకుగా చూపి ఆలస్యం చేస్తున్నారనే భావన పల్లెల్లో వ్యక్తమవుతోంది. రాజకీయంగా ప్రత్యర్థులను కార్నర్ చేయడంలోనూ, పట్టు నిలుపుకోవడంలోనూ నిరంతరం బిజీగా ఉంటున్న రేవంత్ రెడ్డి.. గ్రౌండ్ లెవెల్ అడ్మినిస్ట్రేషన్‌పై అదేస్థాయి దృష్టి పెట్టలేకపోతున్నారనేది ఎక్కువ మంది అభిప్రాయం. ప్రతిపక్షాలపై విమర్శలతో సమయం గడపడం కంటే, ప్రజలకు నిత్యావసరాలుగా మారిన సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అందిస్తేనే ప్రభుత్వానికి నిజమైన దూకుడు ఇమేజ్ లభిస్తుందని అంటున్నారు.

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ

నిబద్ధతతో విధులు నిర్వహించాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా : జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల త్వరితగతిన పరిష్కారం, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి పోలీస్ అధికారి సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశించారు . బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించారు. ఆయా కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు పురోగతి, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్ దాఖలు తదితర అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ, ప్రతి కేసులో నిర్దిష్ట కాలవ్యవధిలో దర్యాప్తు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రతి పోలీస్ అధికారి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిబద్ధతతో, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవని,అదే సమయంలో సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా పనిచేసే అధికారులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి అధికారి తన పరిధిలోని సిబ్బంది పనితీరు, ప్రవర్తన, విధుల నిర్వహణతో పాటు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ, చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అవసమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలన్నారు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నిర్ణీత గడువులోగా దర్యాప్తు పూర్తి చేసి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, పోక్సో కేసుల్లో దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్ దాఖలు, కోర్టు విచారణకు సంబంధించిన అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు.

తెలంగాణలో ఎల్‌నినో దెబ్బ.. తీవ్ర సాగు, తాగునీటి ఎద్దడి..
యాసంగి పంటలపై ప్రభుత్వం కీలక ప్రకటన



ఖమ్మం : తెలంగాణ రాష్ట్రాన్ని ఎల్ నినో గండం ముంచెత్తుతోంది. రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితులు మరింత తీవ్రమయ్యే సూచనలు కనిపిస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వం అందోళన వ్యక్తం చేస్తోంది.రానున్న రోజుల్లో తాగునీరు, సాగునీటితోపాటు విద్యుత్ సరఫరాపై కూడా తీవ్ర ఒత్తిడి పడే అవకాశం ఉందని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ నేపథ్యంలో రైతాంగం యాసంగి సాగు విషయంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రస్తుతం పొలాల్లో ఉన్న పంటలను ఎలాగోలా కాపాడేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని.. అయితే భవిష్యత్తులో ఎదురయ్యే తీవ్ర నీటి కొరతను దృష్టిలో పెట్టుకుని.. ఈసారి యాసంగి పంటలు వేయకుండా రైతులు సహకరించాలని కోరారు.ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలో మంత్రులు పర్యటించారు. అనంతరం ఎల్ నినో పరిస్థితులపై చర్చించారు. రానున్న రోజుల్లో వర్షాలు ఆశించిన మేర కూరిసే అవకాశం ఉండకపోవచ్చన్నారు. వ్యవసాయానికి అవసరమైన నీటితోపాటు ప్రజలు తాగునీటి అవసరాలను తీర్చడం కూడా సవాలుగా మారే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే సాగు చేసిన పంటలకు సాధ్యమైనంత వరకు నీటిని అందించి వాటిని కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. రెండో పంట వేసి ఆ తర్వాత నీరు అందక పంటలు ఎండిపోయినట్లయితే.. రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని మంత్రులు హెచ్చరించారు. అందువల్ల పరిస్థితులను అర్థం చేసుకుని యాసంగి సాగు విషయంలో ప్రభుత్వం సూచనలను పాటించాలని రైతులను కోరారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను కొంతమేర తగ్గించే అవకాశం ఉందని తెలిపారు.నీటి లభ్యతపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా అందోళన వ్యక్తం చేశారు. జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గిపోతే, అది తాగునీటి సరఫరాతో పాటు సాగునీరు, జలవిద్యుత్ ఉత్పత్తిపై కూడా ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు. పంటలు వేసే ముందు నీటి లభ్యతను అంచనా వేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. ముందుగా ప్రజల తాగునీటి అవసరాలను తీర్చాలని ఆయన అన్నారు. వర్షపాతం లేకపోవడంతో పాటు, విద్యుత్ సరఫరాలో కూడా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని మంత్రి పొంగులేటి అన్నారు. బయటి మార్కెట్ నుండి నిత్యావసర విద్యుత్‌ను కొనుగోలు చేయడం రోజురోజుకు ఖరీదైనదిగా మారుతోందని ఆయన అన్నారు. యూనిట్‌కు రూ.15 చెల్లించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, ప్రజలకు విద్యుత్ లభించని పరిస్థితులు కూడా ఉన్నాయని ఆయన చెప్పారు. ప్రజలు అవసరమైనంత మాత్రమే విద్యుత్‌ను వాడుకుని డబ్బు ఆదా చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కోవడానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ రంగాలను కవర్ చేస్తూ ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. రాబోయే ఎనిమిది నెలలు కీలకమని పేర్కొంటూ, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రజలలో అవగాహన పెంచాలని ఆయన సూచించారు. పంట కోత పూర్తయ్యే వరకు నీటి కొరతను నివారించడానికి, ఒక్క చుక్క నీరు కూడా వృధా కాకుండా చూసుకోవడానికి అధికారులు తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక వార్ రూమ్ మరియు టోల్-ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయడంపై కూడా దృష్టి సారించింది. కరువును ఎదుర్కొంటున్న జిల్లాలకు సహాయం అందించడానికి మరియు కరువు నివారణ చర్యలను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 20,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని అభ్యర్థించినట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుత 125 పనిదినాలకు అదనంగా, గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మరో 50 రోజుల వనిని అభ్యర్థించే విషయాన్ని కూడా పరిశీలిస్తోంది.ఎల్ నినో ప్రభావం, కరువు పరిస్థితి, రైతుల సమస్యలు, తాగునీరు మరియు సాగునీటి అవసరాలు, విద్యుత్ సరఫరాపై చర్చించేందుకు ముఖ్యమంత్రి నేతృత్వంలో త్వరలో ఒక ప్రత్యేక సమావేశం జరగనున్నట్లు తెలిసింది. ఈ సమావేశంలో తీసుకునే నిర్ణయాలు రాబోయే నెలల్లో ప్రభుత్వ పనితీరుకు మార్గదర్శకంగా ఉంటాయి.

ఉచిత విద్యుత్ కు ఎసరు పెట్టే కుట్ర..
రైతు డిస్కమ్ ఏర్పాటు జీవోపై హరీశ్‌రావు సీరియస్



ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సహా ఇతర రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు, విద్యుత్ రంగ నిపుణులు, సామాజికవేత్తలు, రైతులు లేవనెత్తుతున్న అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ రైతు డిస్కమ్ ఏర్పాటు చేస్తూ జీవో17 జారీ చేయడాన్ని హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. రైతు డిస్కమ్ ఏర్పాటు జీవో జారీ కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, దుర్మార్గ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఉచిత విద్యుత్ సరఫరాకు పాతరేసి, రైతు మెడకు ఉరేసేందుకేనా ఈ కుట్ర అని ప్రశ్నించారు. వ్యవసాయానికి, గృహాలకు, పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు రైతు డిస్కమ్ పేరుతో మరో డ్రామాకు తెరతీయడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. రైతు డిస్కమ్ ఏర్పాటు వల్ల రైతులకు ఒరిగే ప్రయోజనం ఏమిటి? రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఈ నిర్ణయం ఎలా దోహదపడుతుందో చెప్పకుండా మొండిగా వ్యవహరించడం దుర్మార్గమని మండిపడ్డారు. సర్కార్ నిర్వాకంతో అన్నదాత మరింత ఇబ్బందుల్లో పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ట్రాన్స్ఫార్మర్స్ కాలిపోతే దిక్కు లేదు.. రేపు రైతు డిస్కం తో మరింత ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఉందని అన్నారు. రైతు మెడకు రైతు డిస్కం ఉచ్చు..ఉచిత విద్యుత్ పై చేతులెత్తేసేందుకే సర్కార్ కొత్త ఎత్తుగడ అని తెలిపారు. ?పంటలు ఎండి రైతు కన్నీరు పెడుతుంటే.. డిస్కంల పేరిట రేవంత్ సర్కార్ రాజకీయ చదరంగం ఆడుతున్నదని అన్నారు. జీవో ప్రకారం కొత్త డిస్కమ్ పరిధిలోకి 30,60,861 వ్యవసాయ కనెక్షన్లు, 512 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు, ఊఓచిూూ, మిషన్ భగీరథ.. మొత్తంగా 30,62,853 కనెక్షన్లు రైతు డిస్కం కి బదిలీ చేశారని హరీశ్‌రావు తెలిపారు. ఇంత భారీ వ్యవస్థ నిర్వహణ కేవలం 2,000 మంది సిబ్బందితో ఎలా సాధ్యం అవుతుందని ఆయన ప్రశ్నించారు. కేవలం 25శాతం థర్మల్ పవర్ అలకేషన్ తో రైతులకు సాగు, ప్రజలకు తాగు నీళ్లకు అవసరం అయ్యే భారీ విద్యుత్ వ్యవస్థ ఎలా నడుస్తుందని నిలదీశారు. 6,15,651 వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు, 2.51 లక్షల సర్క్యూట్ కిలోమీటర్ల వ్యవసాయ ఎల్‌టీ లైన్లు.. వీటి నిర్వహణకు సరిపడా సిబ్బంది లేకపోతే రైతుల కష్టాలకు ఎవరు బాధ్యత వహిస్తారని అడిగారు. రాష్ట్ర విద్యుత్ కేటాయింపుల్లో ఇప్పటికీ 53.28 శాతం థర్మల్ విద్యుత్తే ఉందని.. సౌర విద్యుత్తు వాటా 35.31 శాతం మాత్రమే అని హరీశ్‌రావు తెలిపారు. ఇందులో థర్మల్ 25%, సోలార్ 58%, హైడల్ మొత్తంగా 100% రైతు డిస్కమ్ కు కేటాయించారని అన్నారు. పగటి పూట మాత్రమే సోలార్ విద్యుత్ ఉత్పత్తి అయితే, రాత్రి పూట ఉండదని చెప్పారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పే ప్రభుత్వం.. పగటిపూట మాత్రమే విద్యుత్ ఇచ్చి, రాత్రివేళ రైతులను చీకట్లోకి నెట్టబోతోందా అని అనుమానం వ్యక్తం చేశారు. 2325 ఓచి హైడల్ (జల విద్యుత్) పవర్ మొత్తం రైతు డిస్కమ్‌కే కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఈ హైడల్ పవర్ సాంకేతికంగా ఏడాదిలో కేవలం 3-4 నెలలు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. అంటే మిగతా 8 నెలలు రైతు డిస్కమ్‌కి ఈ విద్యుత్ అందుబాటులో ఉండదు. అప్పుడు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. కొత్త డిస్కమ్‌కు భారీ రుణాలు, బకాయిలను కేటాయిస్తూ.. దాని ఆర్థిక స్థిరత్వంపై ప్రభుత్వం ఏం భరోసా ఇస్తోంది? ఈ అప్పుల భారం చివరకు రైతులపై పడేయాలని చూస్తున్నారా? రైతు డిస్కమ్ పేరుతో వ్యవసాయ విద్యుత్ బాధ్యతలను వేరుచేసి, రేపు నష్టాల సాకుతో రైతులపై ఆంక్షలు విధించే ప్రమాదం లేదా అని నిలదీశారు. రైతులకు ఉచిత విద్యుత్ కొనసాగుతుందని, 24 గంటల సరఫరాలో ఎలాంటి కోతలు ఉండవని ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇవ్వగలదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రైతుల అనుమానాలను నివృత్తి చేయకుండా ఏకపక్షంగా ముందుకు వెళ్లడం కుదరదని అన్నారు. కొత్త సంస్థ ఏర్పాటుతో అదనపు పరిపాలనా ఖర్చులు ఎంత? ఆ ఖర్చులను ఎవరు భరిస్తారు? ఆస్తులు, అప్పులు, ఉద్యోగుల బదిలీపై పూర్తి వివరాలను ప్రభుత్వం బహిర్గతం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. రైతుల పేరుతో డిస్కమ్ ఏర్పాటు చేయడం గొప్ప కాదు.. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం ముఖ్యం. సంస్థల పేర్లు మార్చడం, కొత్త సంస్థలు ఏర్పాటు చేయడం కాదు.. రైతుల విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు..రైతుల ప్రయోజనాలే లక్ష్యమైతే వారి అభ్యంతరాలను పక్కనపెట్టి ఎందుకు ముందుకెళ్తున్నారు? ఉద్యోగ సంఘాలు, విద్యుత్ రంగ నిపుణులు లేవనెత్తిన సందేహాలకు సమాధానం చెప్పకుండా చాటు మాటుగా జీవో జారీ చేయడం వెనుక ఉద్దేశం ఏమిటి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. రైతులకు భరోసా ఇవ్వాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతుల్లో అనుమానాలు, అందోళనలు ఎందుకు పెంచుతోందని అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాపై స్పష్టమైన హామీ ఇవ్వాలన్నారు. రైతు డిస్కమ్ వల్ల కలిగే ప్రయోజనాలు, ఆర్థిక భారం, సిబ్బంది నిర్వహణపై పూర్తి వివరాలు వెల్లడించాలని సూచించారు. రైతుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా ముందుకు వెళ్లకూడదని చెప్పారు. రైతు డిస్కమ్ ఏర్పాటు వెనుక రైతుల ప్రయోజనాలే లక్ష్యమైతే మా ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.. లేదంటే తక్షణం జీవో ఉపసంహరించుకోవాలి అని యావత్ రైతాంగం పక్షాన డిమాండ్ చేశారు.

చెరుకు రైతుకు గిట్టుబాటు ధర ఏదీ..?
తగ్గిన దిగుబడి, పెరిగిన పెట్టుబడి ఖర్చులతో అన్నదాతల ఆవేదన

జహీరాబాద్, : చెరుకు రైతులకు ఈ ఏడాది కష్టాలు తప్పడం లేదు. ఒకవైపు వర్షాభావంతో దిగుబడి తగ్గిపోగా, మరోవైపు ఎరువులు, కూలీలు, రవాణా ఖర్చులు పెరగడంతో పెట్టుబడి భారంగా మారింది. పంట సాగు కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక రైతులు అందోళన చెందుతున్నారు. తమకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని జహీరాబాద్ డివిజన్ చెరుకు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సగానికి పడిపోయిన దిగుబడి.. పెరిగిన ఖర్చులుఈ ఏడాది జూన్, జులై నెలల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో చెరుకు పంట ఎదుగుదలపై ప్రభావం పడిందని రైతులు చెబుతున్నారు. గతంలో ఎకరాకు 45 టన్నుల వరకు దిగుబడి వచ్చేదని, ప్రస్తుతం 20 నుంచి 25 టన్నులకే పరిమితమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిగుబడి తగ్గడంతో పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని వాపోతున్నారు. చెరుకు సాగులో ఎరువులు, దుక్కి దున్నడం, పంట కోత, రవాణా ఖర్చులు రైతులకు భారంగా మారాయి. కూలీలకు రోజుకు రూ.500 నుంచి రూ.600 వరకు చెల్లించాల్సి వస్తోందని చెబుతున్నారు. చెరుకును ఫ్యాక్టరీకి తరలించే రవాణా ఖర్చులు కూడా తమపైనే పడుతున్నాయని పేర్కొంటున్నారు. దిగుబడి తగ్గిన సమయంలో ఖర్చులు పెరగడంతో నష్టాలు మరింత ఎక్కువవుతున్నాయని అందోళన వ్యక్తం చేస్తున్నారు.టన్నుకు రూ.6 వేలు చెల్లించాలని డిమాండ్: చెరుకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని రైతులు కోరుతున్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేసి టన్నుకు రూ.5,500 ధర నిర్ణయించాలని, అదనంగా ప్రభుత్వం రూ.500 సబ్సిడీ అందించాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతోపాటు పంట కోత, రవాణా ఖర్చులను ఫ్యాక్టరీ యాజమాన్యాలే భరించాలని కోరుతున్నారు. ఈ ప్రతిపాదనల ప్రకారం టన్నుకు మొత్తం రూ.6 వేల ఆదాయం లభిస్తేనే తమకు గిట్టుబాటు అవుతుందని చెబుతున్నారు. న్యాల్కల్ మండలం మామిడిగి గ్రామానికి చెందిన రైతు రాజిరెడ్డి తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఎరువుల కోసం అప్పులు చేయాల్సి వస్తోందని, పంటకు సరైన ధర లభించకపోతే వాటిని ఎలా తీర్చాలో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం, ఫ్యాక్టరీ యాజమాన్యాలు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఏడాది చెరుకు సాగు చేయడం కష్టమవుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దీదీ.... దయనీయమైన సంక్షోభనీ!



బెంగాల్, : బెంగాల్ రాజకీయాల్లో దశాబ్దాల పాటు ఎదురులేని శక్తిగా చక్రం తిప్పిన దీదీ మమతా బెనర్జీ నేడు తన రాజకీయ జీవితంలోనే అత్యంత దయనీయమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. వామపక్షాల మూడు దశాబ్దాల కంచుకోటను బద్దలుకొట్టి తృణమూల్ కాంగ్రెస్ ని అధికారంలోకి తెచ్చిన నాటి దూకుడు, ఆమె సొంత పార్టీలోనే నిట్టనిలువునా చీలిక రావడంతో ఒక్కసారిగా ఆవిరైపోయింది. తిరుగుబాటు వర్గం మెజారిటీ ఎంపీలు, ఎమ్మెల్యేలను తమవైపు తిప్పుకుని అసెంబ్లీలో ప్రతిపక్ష హోదాను దక్కించుకోవడమే కాకుండా, పార్టీ అసలు పేరు, చిహ్నంపై కేంద్ర ఎన్నికల సంఘం వద్ద పైచేయి సాధించే దిశగా పావులు కదుపుతోంది. మెజారిటీ ప్రజాప్రతినిధులు రెబెల్ క్యాంప్ వైపు మొగ్గు చూపడంతో, మమత తన సొంత పార్టీతోనే పోరాడలేని అత్యంత బలహీనమైన స్థితికి దిగజారిపోయారు.ఈ రాజకీయ పతనానికి నిన్న మొన్నటి ఉపఎన్నికల ఫలితాలే తిరుగులేని నిదర్శనంగా నిలిచాయి. కేంద్ర ఎన్నికల సంఘం పార్టీ గుర్తును స్తంభింపజేసి తాత్కాలిక ఏర్పాట్లు చేసిన తర్వాత.. తన సొంత పేరునే పెట్టుకుని మమతా ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్ పేరిట బరిలోకి దిగినప్పటికీ ప్రజలు ఆమెను నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. ఒకప్పుడు బెంగాల్ రాజకీయాలను శాసించిన ప్రజా నాయకురాలి పార్టీకి నియోజకవర్గాల్లో కనీసం మూడు వేల ఓట్లు కూడా రాలేదంటే, క్షేత్రస్థాయిలో ఆమె ప్రజాదరణ ఎంతటి పాతాళానికి పడిపోయిందో స్పష్టమవుతోంది. కార్యకర్తల యంత్రాంగం తిరుగుబాటు వర్గం వెంటే నడవటం, సాధారణ ఓటర్లు సైతం మమత గ్రూపును ఏమాత్రం నమ్మకపోవడంతో ఆమె పార్టీ అస్తిత్వమే ప్రశ్నార్థకంగా మారింది. సొంత నేతలే వెన్నుపోటు పొడిచారన్న సానుభూతి కూడా ప్రజల్లో కనీస ప్రభావం చూపలేకపోయింది.ఇకపై ఒంటరిగా పోరాడి పార్టీని నిలబెట్టుకోవడం మమతా బెనర్జీకి అసాధ్యమైన పనిగా మారింది. ఎంపీల్లో ఎక్కువ మంది ఇప్పటికే బీజేపీ వైపు , ప్రత్యేక కూటముల వైపు కదలడం, బెంగాల్ అసెంబ్లీలో రెబెల్ నేతలే కీలకంగా మారడంతో మమత గ్రూపు కేవలం ఒక చిన్నపాటి అసమ్మతి గ్రూపుగా మిగిలిపోయింది.

ఇలాంటి పరిస్థితుల్లో తన స్వతంత్ర అస్తిత్వాన్ని కాపాడుకోవాలని చూస్తే రాజకీయంగా పూర్తిగా కనుమరుగైపోవడం ఖాయం. అందువల్ల, గతంలో తృణమూల్ ఆవిర్భావానికి మూలమైన కాంగ్రెస్ పార్టీ వైపు మమత మళ్లీ చూడక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. తాను స్థాపించిన పార్టీ చీలిక వర్గం చేతుల్లోకి వెళ్లిపోవడాన్ని చూస్తూ కూర్చోవడం కంటే, మిగిలిన తన బలాన్ని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయడమే ఆమెకు మిగిలిన ఏకైక గౌరవప్రదమైన మార్గంగా కనిపిస్తోంది.కాంగ్రెస్‌లో విలీనం ద్వారానే మమత జాతీయ స్థాయిలో తన గుర్తింపును కొంతవరకైనా కాపాడుకునే అవకాశం దక్కుతుంది. రాష్ట్రంలో విస్తరిస్తున్న బీజేపీని, తిరుగుబాటు తృణమూల్ వర్గాన్ని ఏకకాలంలో ఢీకొట్టే సంస్థాగత బలం ప్రస్తుతం మమత వద్ద లేకపోవడంతో.. జాతీయ పార్టీ గొడుగు కింద చేరితేనే మనుగడ సాధ్యమవుతుంది. కాంగ్రెస్‌తో కలవడం వల్ల కనీసం బెంగాల్‌లో లౌకిక ఓటు బ్యాంకును కొంతవరకైనా ఏకం చేయగలగడమే కాకుండా, కేంద్ర స్థాయిలో విపక్షాల కూటమిలో బలమైన స్వరాన్ని కొనసాగించవచ్చునని భావిస్తున్నారు. మరి మమతా బెనర్జీ ఏం సాధిస్తారో

పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి..
ముగ్గురు అరెస్ట్.. రూ.17,300 నగదు స్వాధీనం

మెదక్: మెదక్ జిల్లాలో పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసులు నిఘా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా కూల్చారం మండలం పోతన్‌శెట్టిపల్లి గ్రామంలోని హనుమాన్ ఫంక్షన్ హాల్ వద్ద పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారంతో మెదక్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.17,300 నగదు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిని కూల్చారం గ్రామానికి చెందిన సత్యనారాయణ, శేఖర్, నర్సింలుగా గుర్తించారు. పేకాటకు సంబంధించి కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లాలో పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని, సమాచారం అందిన వెంటనే దాడులు నిర్వహించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో పేకాట లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు చట్టవిరుద్ధ కార్యకలాపాల నియంత్రణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం
అందజేసిన పురుమల్ల శ్రీనివాస్
-నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేసిన మల్యాల రాజా గౌడ్

కొత్తపల్లి : నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే పురుమల్ల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కల్లుగీత వృత్తిదారుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మల్యాల రాజా గౌడ్ పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించి తమ వంతు సహాయాన్ని అందజేశారు.కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామానికి చెందిన శ్రీపతి అజయ్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వినాయక నిమజ్జనం రోజున కాలువలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన తాండ్ర రుద్ర కుటుంబంతో పాటు నాగుల మల్యాల, కొండాపూర్ గ్రామాలకు చెందిన రంగనవేని కనకయ్య కుటుంబాలను పురుమల్ల శ్రీనివాస్ పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి నగదు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజలకు కష్టసమయాల్లో అండగా నిలవడం తన బాధ్యత అని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు సహాయం అందించడంలో తాను, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సాధ్యమైనంత సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత.బద్దిపల్లి గ్రామానికి చెందిన శ్రీపతి అజయ్ గౌడ్ కుటుంబాన్ని కల్లుగీత వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్యాల రాజా గౌడ్ పరామర్శించి, కుటుంబానికి బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా రాజా గౌడ్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తరఫున, కల్లుగీత వృత్తిదారుల సంఘం తరఫున అండగా నిలుస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు. గౌడ సామాజిక వర్గానికి చెందిన బాధితులకు ఎక్స్‌గ్రేషియా లేదా ఇతర ప్రభుత్వ సహాయాలు అందాల్సి ఉంటే, కల్లుగీత వృత్తిదారుల సంఘం తరఫున వాటిని అందించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పలువురు కాంగ్రెస్ నాయకులు.

ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఫార్ములా-ఈ రేస్ నిధుల మళ్లింపు వ్యవహారంలో చట్టపరమైన ఉచ్చు బిగుసుకుంటున్న వేళ.. ఆయన సరికొత్త న్యాయపోరాటానికి తెరలేపారు. ఏసీబీ నమోదు చేసిన చార్జ్‌షీట్ నుంచి తన పేరును పూర్తిగా తొలగించాలని కోరుతూ హైదరాబాద్ నాంపల్లిలోని ప్రత్యేక ఏసీబీ కోర్టులో కేటీఆర్ డిశ్చార్జ్ పిటిషన్ దాఖలు చేశారు. రూ. 55 కోట్ల హెచ్ఎండీఏ నిధులను విదేశీ సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేశారన్న అభియోగాలపై దర్యాప్తు సంస్థ దాఖలు చేసిన చార్జ్‌షీట్‌ను కొట్టివేయాలని ఆయన కోర్టును అభ్యర్థించారు. న్యాయస్థానం ఈ పిటిషన్‌పై విచారణను నవంబర్‌కు వాయిదా వేసింది.అయితే, ఇప్పటికే ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలంటూ హైకోర్టుతో పాటు దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వరకు వెళ్లి చుక్కెదురు చూసిన తర్వాత.. మళ్లీ నాంపల్లి కోర్టులో డిశ్చార్జ్ పిటిషన్ వేయడం ఎంతవరకు చెల్లుబాటు అవుతుందనే చర్చ మొదలైంది. భారత న్యాయవ్యవస్థలో ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని వేసే క్వాష్ పిటిషన్ పరిధి వేరు.. చార్జ్‌షీట్ దాఖలయ్యాక వేసే డిశ్చార్జ్ పిటిష పూర్తిగా వేరు. గతంలో కేటీఆర్ సుప్రీంకోర్టు వరకు వెళ్ళింది కేవలం ఏసీబీ నమోదు చేసిన ప్రాథమిక ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలన్న అభ్యర్థనతో మాత్రమే.అప్పట్లో దర్యాప్తు ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని, నేరం జరిగిందా లేదా అన్నది తేలడానికి దర్యాప్తును ఆపలేమని స్పష్టం చేస్తూ హైకోర్టు, సుప్రీంకోర్టులు ఆ క్వాష్ పిటిషన్లను కొట్టివేశాయి. అయితే, ఇప్పుడు ఏసీబీ తన సమగ్ర విచారణను పూర్తి చేసి తుది చార్జ్‌షీట్‌ను కోర్టు ముందుంచినందున, చట్టపరంగా నిందితుడికి ట్రయల్ ప్రారంభం కాకముందే డిశ్చార్జ్ పిటిషన్ వేసే సంపూర్ణ హక్కు ఉంటుందని లీగల్ ఎక్స్‌పర్ట్స్ స్పష్టం చేస్తున్నారు.డిశ్చార్జ్ పిటిషన్‌లో కేటీఆర్ లేవనెత్తే ప్రధాన వాదనలు సాంకేతిక, విధానపరమైన అంశాల చుట్టూ తిరగనున్నాయి. ఫార్ములా-ఈ రేస్ నిర్వహణ అనేది రాష్ట్ర ప్రతిష్టను పెంచేందుకు తీసుకున్న ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమే తప్ప, అందులో వ్యక్తిగత అవినీతి లేదా క్విడ్ ప్రో కో లేదని ఆయన న్యాయవాదులు వాదించనున్నారు. ప్రాథమిక ఆధారాలు లేవని, అలాంటప్పుడు తనను విచారణకు పంపడం నిరర్థకమని కేటీఆర్ వాదించవచ్చు. న్యాయస్థానం నిందితులపై అభియోగాలు నమోదు చేయడానికి ముందే.. ఈ పత్రాల ఆధారంగా తనను కేసు నుంచి విముక్తి చేయాలని కోరడం ఒక వ్యూహాత్మక అస్త్రం. కేటీఆర్‌కు ఊరట లభించడం అంత సులభం కాకపోవచ్చు. డిశ్చార్జ్ పిటిషన్ దశలో న్యాయస్థానం సాక్ష్యాధారాల లోతుల్లోకి వెళ్లి వాటి బలాబలాలను నిర్ణయించదు. ప్రాథమికంగా అనుమానం లేదా ఆధారాలు ఉంటే కేసును ట్రయల్‌కు పంపించడానికే మొగ్గు చూపుతుంది. గవర్నర్ ప్రాసిక్యూషన్ అనుమతి ఇవ్వడం, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన రికార్డులు చార్జ్‌షీట్‌లో ఉండటం ఏసీబీకి కలిసివచ్చే అంశాలు.

వ్యక్తిగత శత్రువులు ..రాజకీయాల్లో ప్రత్యర్థులు



హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో రోజురోజుకూ ప్రజా సమస్యల ప్రాతిపదికన జరగాల్సిన చర్చలు కనుమరుగవుతూ, వ్యక్తిగత దూషణలు, వ్యక్తిత్వ హనన డిజిటల్ దాడులే ప్రధాన ఎజెండాగా మారుతున్నాయి. ప్రజాస్వామ్యంలో అధికార, ప్రతిపక్షాల మధ్య సిద్ధాంతపరమైన విభేదాలు, ప్రజా విధానాలపై ఆరోగ్యకరమైన విమర్శలు ఉండటం సహజం. అయితే, ప్రస్తుత తెలంగాణ రాజకీయ వాతావరణం ప్రజా సమస్యలను పక్కనపెట్టి, నాయకుల వ్యక్తిగత జీవితాలు, ఆరోగ్యం, కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని సాగిస్తున్న క్యారెక్టర్ అస్సాసినేషన్ సంస్కృతికి అద్దం పడుతోంది.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనకు అస్వస్థత, జ్వరం కారణంగా రెండు రోజుల పాటు విశ్రాంతి తీసుకుంటున్నట్లు, అందుబాటులో ఉండటం లేదని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే, ఒక నాయకుడి అనారోగ్యంపై సానుభూతి ప్రదర్శించాల్సింది పోయి, ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు, సోషల్ మీడియా విభాగం నేతలు దాని వెనుక ఏదో రహస్య కారణం ఉందంటూ కథనాలు అల్లడం మొదలుపెట్టారు. దర్యాప్తు సంస్థల భయం వల్లే ఆయన అనారోగ్యం డ్రామా ఆడుతున్నారంటూ రకరకాల ఊహాగానాలతో ప్రచారం చేయడం రాజకీయ నైతికత ఏ స్థాయికి దిగజారిందో చాటిచెప్పింది.అదే సమయంలో, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని బిఆర్ఎస్ సానుభూతిపరులు, కాంగ్రెస్ వ్యతిరేకులు డిజిటల్ హ్యాండిల్స్ సాగిస్తున్న ప్రచారం కూడా హద్దులు దాటుతోంది. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి వ్యక్తిగత జీవితంపై అసభ్యకరమైన పోస్టులు పెట్టడం, మార్ఫింగ్ ఇమేజ్‌లు, వికృతమైన కంటెంట్‌ను వ్యాప్తి చేయడం పరిపాటిగా మారింది. ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమాల్లో జుగుప్సాకర వ్యాఖ్యలు చేశారంటూ ఇప్పటికే సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్లలో పలు కేసులు సైతం నమోదయ్యాయి. న్యాయపరమైన చర్యలు హెచ్చరిస్తున్నప్పటికీ, డిజిటల్ వేదికలపై వైరం ఏమాత్రం తగ్గడం లేదు.ఈ రకమైన డిజిటల్ యుద్ధానికి ప్రధాన కారణం ఇరు పార్టీల సోషల్ మీడియా ఆర్మీలు నిర్వహిస్తున్న శైలేనని భావిస్తున్నారు. యూట్యూబ్ ఛానెళ్లు, ఎక్స్ , ఫేస్‌బుక్ , వాట్సాప్ గ్రూపుల ద్వారా కంటెంట్‌ను వైరల్ చేసే క్రమంలో లైకులు, వ్యూస్, రాజకీయాధిపత్యం కోసం ప్రత్యర్థులపై అత్యంత నీచమైన పదజాలాన్ని ఉపయోగిస్తున్నారు. పాలనాపరమైన లోపాలు, విద్యుత్ సంక్షోభం, నిరుద్యోగం, ధరణి లేదా హైడ్రా వంటి ప్రజా సమస్యలపై చర్చించాల్సిన చోట, నాయకుల వ్యక్తిగత బలహీనతలు లేదా వ్యక్తిగత జీవితాలే డిజిటల్ వేదికల్లో ప్రధాన అంశాలుగా మారుతున్నాయి. తెలంగాణ సమాజం చైతన్యవంతమైన రాజకీయ పోరాటాలకు నిలయం. ఉమ్మడి రాష్ట్రంలో హుందాగా సాగిన సిద్ధాంత రాద్ధాంతాలు, హక్కుల పోరాటాల స్థానంలో ఇప్పుడు క్షుద్ర రాజకీయాలు చోటుచేసుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకే చేటు తెస్తోంది. నాయకుల మధ్య శత్రుత్వం కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా వ్యక్తిగత కక్ష సాధింపుగా రూపాంతరం చెందుతుండటంతో, ద్వితీయ శ్రేణి కార్యకర్తలు కూడా క్షేత్రస్థాయిలో పరస్పరం దాడులకు తెగబడే వాతావరణం ఏర్పడుతోంది. ఈ ధోరణికి తక్షణమే అడ్డుకట్ట పడకపోతే, ప్రజా సమస్యలు గాలికి కొట్టుకుపోయి కేవలం బురదజల్లుడు రాజకీయాలే రాజ్యమేలుతాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా.. తమ పార్టీ సోషల్ మీడియా విభాగాలను అదుపులో ఉంచుకోవాల్సిన ప్రాథమిక బాధ్యత అగ్రనాయకత్వానిదే. వ్యక్తిగత దూషణలను, వికృతమైన డిజిటల్ పోస్టులను ఖండిస్తూ సీనియర్ నేతలు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసినప్పుడే తెలంగాణ రాజకీయాల్లో పోగొట్టుకున్న హుందాతనాన్ని మళ్లీ పునరుద్ధరించడం సాధ్యమవుతుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

సిద్ధిపేటలో రేవంత్ టూర్.. అప్రమత్తమైన హరీశ్



సిద్ధిపేట: తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ యుద్ధం ముదురుతోంది. బీఆర్ఎస్ కీలక నేతల నియోజకవర్గాలను ప్రధాన లక్ష్యంగా చేసుకుని సీఎం రేవంత్ రెడ్డి దూకుడు పెంచారు. ప్రత్యక్షంగా అక్కడికి వెళ్లడం, బహిరంగ సభలు నిర్వహించడం, తద్వారా స్థానిక నేతల అక్రమాలు, వైఫల్యాలను ఎండగట్టడం కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే సిరిసిల్ల పర్యటన పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, తదుపరి అస్త్రాన్ని హరీశ్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్ధిపేటపై ప్రయోగించడానికి సిద్ధమవుతున్నారు. ఈ పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.ఇటీవల బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో కేటీఆర్‌కు సంబంధించిన ఆరోపణలు, అక్రమాస్తులు, హోటళ్ల అంశాలను రేవంత్ రెడ్డి బహిరంగంగానే ప్రస్తావించారు. ఈ ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ కలకలం రేపాయి. ఆ తర్వాత రేవంత్ రెడ్డి ప్రస్తావించిన ఆ హోటళ్లు తనవేనని కేటీఆర్ కూడా బహిరంగంగా అంగీకరించడంతో ఈ అంశం మరింత ఊపందుకుంది. ఈ క్రమంలోనే సిరిసిల్ల తరహాలోనే హరీశ్ రావు నియోజకవర్గమైన సిద్ధిపేటను కూడా టార్గెట్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.సీఎం రేవంత్ రెడ్డి సిద్ధిపేట పర్యటన ఖాయమన్న సంకేతాలు వెలువడటంతో హరీశ్ రావు ముందుగానే అప్రమత్తమయ్యారు. తెలంగాణలో కొత్త జిల్లాలు ఏర్పాటై పదేళ్లు పూర్తయిన సందర్భంగా సిద్ధిపేటలో ఆయన భారీ సభ నిర్వహించారు. వాస్తవానికి రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి సభలు నిర్వహించాలని బీఆర్ఎస్ పిలుపునిచ్చినా మిగిలిన చోట్ల ఆశించిన స్పందన రాలేదు. కానీ హరీశ్ రావు మాత్రం దీన్ని తనకు అనుకూలంగా మలచుకోవడంలో సఫలమయ్యారు. ఈ సమావేశాన్ని తన రాజకీయ బలప్రదర్శనకు చక్కని వేదికగా ఉపయోగించుకున్నారు.త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి సిద్ధిపేటకు వస్తారని, తనపై తీవ్రస్థాయిలో విమర్శలు, ఆరోపణలు గుప్పిస్తారని హరీశ్ రావు ఈ సభలో ముందుగానే శ్రేణులకు వివరించారు. తనపై వచ్చే తుక్కు తుక్కు ఆరోపణలను నమ్మవద్దని ఆయన తన అభిమానులను, పార్టీ శ్రేణులను కోరారు. రేవంత్ రెడ్డి టార్గెట్ తనపైనే ఉంటుందని ముందే గ్రహించిన హరీశ్ రావు, కేడర్‌ను మానసికంగా సిద్ధం చేసే ప్రయత్నం చేశారు.కేవలం విమర్శలను తిప్పకొట్టడమే కాకుండా, అధికార పార్టీపై ఎదురుదాడికి కూడా హరీశ్ రావు ప్లాన్ చేశారు. సీఎం అయిన తర్వాత రేవంత్ రెడ్డి ఇప్పటివరకు సిద్ధిపేటకు రెండు సార్లు వచ్చినా, ఇక్కడ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. రేపు మరోసారి సీఎం వస్తే ఈ హామీల అమలుపై గట్టిగా నిలదీయాలని తన పార్టీ శ్రేణులకు, ప్రజలకు హరీశ్ రావు పిలుపునిచ్చారుమొత్తానికి, సీఎం రేవంత్ రెడ్డి రాకముందే సిద్ధిపేట వేదికగా హరీశ్ రావు రాజకీయ పావులు కదపడం, తనపై జరిగే దాడిని తిప్పకొట్టేందుకు ముందస్తు వ్యూహాలు రచించడం ఆసక్తికరంగా మారింది. సిరిసిల్లలో ఎదురైన పరిణామాల నుంచి గుణపాఠం నేర్చుకున్న బీఆర్ఎస్ నేతలు, సిద్ధిపేటలో ఎలాంటి వ్యూహాత్మక తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా వ్యవహరిస్తున్నారు. రాబోయే రోజుల్లో సిద్ధిపేట వేదికగా అధికార, ప్రతిపక్షాల మధ్య మరింత తీవ్రస్థాయిలో మాటల యుద్ధం జరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

ఓవైపు విద్యుత్ కొరత.. మరోవైపు అదనపు బిల్లుల భారం



హైదరాబాద్ : తెలంగాణలో విద్యుత్ సంక్షోభం, మరోవైపు ట్రూ-అప్ చార్జీల భారం రాష్ట్ర ప్రభుత్వానికి కొత్త సవాళ్లను విసురుతున్నాయి. మండుతున్న ఎండలు, వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయంతో పాటు పారిశ్రామిక రంగంలో పెరిగిన విద్యుత్ అవసరాలు సరఫరా వ్యవస్థపై తీవ్ర ఒత్తిడిని పెంచుతున్నాయి. రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరగా, అక్కడక్కడా అప్రకటిత విద్యుత్ కోతలు, లో-వోల్టేజీ సమస్యలపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. రూ.5,420.23 కోట్ల ట్రూ-అప్ చార్జీలను వ్యవసాయేతర వినియోగదారుల నుంచి వసూలు చేయనున్నారు. ఇదే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయంగా సవాలుగా మారింది. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన విద్యుత్ కొనుగోళ్లు, అదనపు వ్యయాలు, ఆదాయ లోటుల సర్దుబాటులో భాగంగా తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ) మొత్తం రూ.7,635.22 కోట్ల ట్రూ-అప్ చార్జీల వసూలుకు అనుమతించినట్లు సమాచారం. ఇందులో వ్యవసాయ రంగానికి సంబంధించిన రూ.2,214.99 కోట్ల భారాన్ని ప్రభుత్వం భరించనుండగా, మిగిలిన రూ.5,420.23 కోట్లను వ్యవసాయేతర వినియోగదారుల నుంచి దశలవారీగా వసూలు చేయనున్నారు. ఇప్పటికే ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు అదనపు విద్యుత్ బిల్లుల భారం మరింత భారంగా మారే అవకాశం ఉంది.విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరాను కొనసాగించేందుకు ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అవసరమైన విద్యుత్‌ను బహిరంగ మార్కెట్ నుంచి కొనుగోలు చేయడంతో పాటు థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాపై దృష్టి సారిస్తోంది. ఎత్తిపోతల పథకాలకు పీక్ అవర్స్‌కు బదులుగా ఆఫ్-పీక్ సమయాల్లో విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడం, నగరాల్లో సబ్‌స్టేషన్ల సామర్థ్యాన్ని పెంచడం, గ్రిడ్ నిర్వహణను మెరుగుపరచడం వంటి చర్యలను అమలు చేయాలని భావిస్తోంది.విద్యుత్ సమస్యలను అస్త్రంగా చేసుకుని ప్రతిపక్ష బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తోంది. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆరోపిస్తోంది. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందిస్తూ గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన డిస్కంల బకాయిలు, ఆర్థిక సమస్యలే ప్రస్తుత పరిస్థితికి కారణమని వివరిస్తోంది. అయితే గత ప్రభుత్వాలపై విమర్శలు చేయడం కంటే ప్రస్తుత సమస్యలకు పరిష్కారం చూపించడమే ముఖ్యమని ప్రజలు భావిస్తున్నారు.దీర్ఘకాలికంగా విద్యుత్ కొరతను అధిగమించేందుకు యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ మిగిలిన యూనిట్ల పనులను వేగవంతం చేయడం, సౌర విద్యుత్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను ప్రోత్సహించడం వంటి చర్యలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. వ్యవసాయ విద్యుత్‌కు సంబంధించిన బకాయిలను డిస్కంలకు సకాలంలో చెల్లించడం ద్వారా వంపిణీ నంస్థల ఆర్థిక వరిస్థితిని మెరుగువరచాలని భావిస్తోంది.ఒకవైపు నిరంతరాయ విద్యుత్ సరఫరా కల్పించాల్సిన బాధ్యత, మరోవైపు వేల కోట్ల రూపాయల ట్రూ-అప్ చార్జీలను ప్రజలపై మోపాల్సిన పరిస్థితి.. ఈ రెండింటి మధ్య రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇబ్బందికరమైన పరీక్షను ఎదుర్కొంటోంది. విద్యుత్ బిల్లుల భారం వినియోగదారుల్లో అసంతృప్తిని పెంచే అవకాశం ఉండగా, కోతలు కొనసాగితే ప్రజాగ్రహం మరింత పెరిగే ప్రమాదం ఉంది. రాబోయే పండుగలు, వ్యవసాయ సీజన్లలో విద్యుత్ సరఫరాను మెరుగుపరచడంతో పాటు అదనపు చార్జీల విషయంలో ప్రజలకు స్పష్టత ఇవ్వగలిగితేనే ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోగలదు. లేకుంటే విద్యుత్ కష్టాలు, ట్రూ-అప్ భారం రాజకీయంగా కాంగ్రెస్ సర్కార్‌కు పెద్ద తలనొప్పిగా మారే అవకాశం ఉంది.

మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం



హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణ పనులు వేగం పుంజుకుంటున్నాయి. ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా, నిర్మాణ పనులను పర్యవేక్షించేందుకు అత్యంత ముఖ్యమైన జనరల్ కన్సల్టెన్సీ (జీసీ)ల నియామక ప్రక్రియపై అధికారులు దృష్టి సారించారు. మొత్తం ఏడు కారిడార్లలో తొలి దశలో నాలుగు కీలక మార్గాలకు జీసీలను ఎంపిక చేసేందుకు చర్యలు చేపట్టారు.మొత్తం రూ.38,595 కోట్ల అంచనా వ్యయంతో 122.9 కిలోమీటర్ల మేర మెట్రో ఫేజ్-2 విస్తరణ పనులు జరగనున్నాయి. ఇందులో భాగంగా రాయదుర్గం-కోకాపేట (11.6 కి.మీ.), ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), ఎల్బీనగర్-హయత్‌నగర్ (7.1 కి.మీ.), మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.) కారిడార్ల పనుల పర్యవేక్షణ కోసం రెండు నెలల క్రితం టెండర్లు పిలిచారు. అయితే, ఆశించిన స్థాయిలో కంపెనీలు ముందుకు రాకపోవడంతో టెండర్ల గడువును ఈ నెల 22 వరకు పొడిగించారు. ఈ నాలుగు కారిడార్లకు జీసీల నియామకం పూర్తయితే పనుల్లో గణనీయమైన పురోగతి సాధించవచ్చని అధికారులు భావిస్తున్నారు.నిర్మాణ పనుల్లో జీసీల పాత్ర అత్యంత కీలకం. ప్రాజెక్టు డిజైన్ల రూపకల్పన, పనుల నాణ్యత పర్యవేక్షణ, కాంట్రాక్టర్లు, ఇతర సంస్థలతో సమన్వయం చేయడం వీరి ప్రధాన బాధ్యత. నిర్మాణ సమయంలో తలెత్తే సాంకేతిక సమస్యలకు పరిష్కారాలు సూచిస్తూ, ప్రాజెక్టు పురోగతిని ఎప్పటికప్పుడు హెచ్ఎంఆర్ఎల్‌కు నివేదించాల్సి ఉంటుంది. జీసీల ఎంపికను 'క్వాలిటీ కమ్ కాస్ట్ బేస్డ్ సెలక్షన్' (క్యూసీబీఎస్) పద్ధతిలో చేపట్టనున్నారు. అంటే, సంస్థల గత పనితీరు, సాంకేతిక సామర్థ్యం, నాణ్యతతో పాటు వారు కోట్ చేసిన వ్యయాన్ని కూడా వరిగణనలోకి తీనుకుని పారదర్శకంగా ఎంపిక చేస్తారు.మరోవైపు, ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పాతబస్తీ మెట్రో కారిడార్ (ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట) పనుల్లో ప్రధాన అడ్డంకి అయిన భూసేకరణ దాదాపుగా కొలిక్కి వచ్చింది. గతంలో అలైన్‌మెంట్‌లో మార్పుల కారణంగా అవసరమైన ఆస్తుల సంఖ్యను 1,400 నుంచి 888కి తగ్గించారు. ఇప్పటివరకు ఇందులో 833 ఆస్తులను సేకరించగా, మిగిలిన 55 ఆస్తుల సేకరణను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేసేందుకు అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మార్గంలో పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యమిస్తున్నారు. తొలగించిన ప్రతీ చెట్టుకు బదులుగా వేరే ప్రాంతంలో ఆరు మొక్కలు నాటాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

మూడేళ్ల- వేల కోట్ల రూపాయల టర్నోవర్



హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో, పరిపాలనా యంత్రాంగంలో అత్యంత కీలకమైన రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి చెందిన రాఘవ ప్రాజెక్ట్స్ వ్యాపార దూకుడు ఇప్పుడు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతోంది. 1991లో ప్రారంభమైన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ దశాబ్దాల పాటు కేవలం ప్రభుత్వ సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, బ్రిడ్జిలు, జాతీయ రహదారుల కాంట్రాక్టులకే పరిమితమైన సంస్థ. అలాంటి సంస్థ అకస్మాత్తుగా హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో అత్యంత ఖరీదైన గగనతల నిర్మాణాలను శాసించే స్థాయికి ఎదగింది. ఇది సాధారణ వ్యాపార వృద్ధిగా ఎవరూ చూడలేకపోతున్నారు. మూడేళ్ల కిందట రియల్ ఎస్టేట్ మార్కెట్లో ఒక చిన్నపాటి ఉనికి మాత్రమే ఉన్న కుటుంబ వ్యాపారం.. నేడు ఏకంగా వేల కోట్ల రూపాయల టర్నోవర్‌తో మెగా ప్రాజెక్టులను ఒకదాని వెంట ఒకటి ఎలా ప్రారంభిస్తోందన్న ప్రశ్నలు ఇప్పుడు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.సరిగ్గా మూడేళ్ల వెనక్కి వెళ్లి చూస్తే.. 2022-23 నాటికి హైదరాబాద్ ప్రైమ్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో రాఘవ సంస్థ పేరు కేవలం ఇతర బిల్డర్లతో చిన్నపాటి జాయింట్ వెంచర్లలో తప్ప స్వతంత్రంగా ఎక్కడా పెద్దగా వినిపించలేదు. రాయదుర్గం సమీపంలో మొదలుపెట్టిన ఐరిస్ బై రాఘవ స్కై-విల్లా ప్రాజెక్ట్ ఒక్కటే వారి ఖాతాలో ఉన్న ఏకైక హై-ఎండ్ ప్రాజెక్ట్. కానీ, గత రెండున్నర మూడేళ్ల వ్యవధిలో.. మరీ ముఖ్యంగా రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వంలో చక్రం తిప్పే స్థాయికి చేరిన తర్వాత ఈ రియల్ ఎస్టేట్ గ్రాఫ్ రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. ఆయన కుమారుడు హర్ష రెడ్డి, సోదరుడు ప్రసాద్ రెడ్డి సారథ్యంలో నడుస్తున్న సంస్థ.. అకస్మాత్తుగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట్, తెల్లాపూర్, కొల్లూరు వంటి అల్ట్రా-లగ్జరీ హబ్‌లలో ఏకధాటిగా అరడజనుకు పైగా మెగా ప్రాజెక్టులను మార్కెట్లోకి వదలింఈ స్వల్ప వ్యవధిలోనే తెల్లాపూర్‌లో 8.2 ఎకరాల్లో 36 అంతస్తుల వేవ్ , కొల్లూరులో కోట్ల రూపాయల విలువైన లగ్జరీ విల్లా ప్రాజెక్ట్ సేజ్ , నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 60 అంతస్తులకు పైగా ప్లాన్ చేసిన భారీ టవర్ల సింక్, అదే ప్రాంతంలో 63 అంతస్తుల ట్విన్ టవర్ల నోవా , కోకాపేట్ ప్రైమ్ జోన్‌లో 9.4 ఎకరాల్లో 58 అంతస్తుల నాలుగు స్కైస్క్రాపర్లతో కూడిన లింక్ వంటి భారీ వెంచర్లు వరుసకట్టాయి. హైదరాబాద్‌లోనే అత్యంత ఖరీదైన ప్రాంతాలుగా పేరుగాంచిన కోకాపేట్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లలో ఒక్కో ఎకరం ధర వంద కోట్ల రూపాయలకు పైగా పలుకుతుంటే.. పదుల కొద్దీ ఎకరాల భూములను సమీకరించేందుకు వేల కోట్ల మూలధనం ఎక్కడి నుంచి వచ్చిందన్నది ఎవరికీ అంతుచిక్కని ప్రశ్న. దశాబ్దాలుగా రియల్ ఎస్టేట్ రంగంలో పాతుకుపోయిన దిగ్గజ డెవలపర్లు సైతం ఒక్కో మెగా ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించడానికి ఆచితూచి అడుగులు వేస్తుంటే.. రాఘవ గ్రూప్ మాత్రం ఏకంగా 60 అంతస్తుల ఆకాశహర్మ్యాలను లెక్కలేనన్ని నిర్మించే స్థాయికి ఎలా చేరింది? అన్నది సగటు ప్రజలకు వచ్చే సందేహం.అంతేకాకుండా, అంతస్తుల అనుమతులు, కాలుష్య నియంత్రణ మండలి క్లియరెన్సులు, రెరా ఆమోదాలు, మున్సిపల్ శాఖ నుంచి 60 అంతస్తుల ఎత్తుకు సంబంధించిన ప్రత్యేక జీవోలు ఇంత శరవేగంగా ఎలా మంజూరవుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వంలో ఉన్నత హోదా, భూములు-లేఅవుట్లను నియంత్రించే రెవెన్యూ, మున్సిపల్ అధికార యంత్రాంగంపై ఉన్న పట్టు వల్లే ఈ అనుమతులు క్షణాల్లో దూసుకుపోతున్నాయా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో క్లియరెన్సుల కోసం సాధారణ బిల్డర్లు ఏళ్ల తరబడి కాళ్లరిగేలా తిరగాల్సిన పరిస్థితులు ఉన్న వేళ.. కేవలం ఒకే ఒక్క గ్రూప్‌కు చెందిన భారీ ప్రాజెక్టులకు మాత్రం రెడ్ కార్పెట్ ఎలా పరుస్తున్నారన్న దానికి సమాధానం అందరికీ తెలిసే ఉంటుంది.

ధరల మంట.. కోరలు చాస్తోన్న ఆహార ద్రవ్యోల్బణం...

హైదరాబాద్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలతో దేశంలో అడ్డూఅదుపూ లేకుండా పెరుగుతున్న ధరలు కోట్లాదిమంది ప్రజల కష్టార్జితాన్ని, పొదుపును హరించి వేస్తున్నాయి. నిరంతర ద్రవ్యోల్బణం ద్వారా ప్రభుత్వాలు ప్రజల సంపదలో గణనీయమైన భాగాన్ని వారికి తెలియకుండానే హరించగలవు అని వందేళ్ల కిందటే ప్రఖ్యాత ఆర్థికవేత్త కీన్స్ చేసిన హెచ్చరిక నేటి పరిస్థితులకూ సరిపడుతోంది. జాతీయ గణాంక సంస్థ (ఎన్ఎస్ఒ) విడుదల చేసిన నివేదిక ప్రకారమే... ఆహార పదార్థాలు, ఇంధన సంబంధిత రవాణా వ్యయాలు పెరగడంతో రెండేళ్ల గరిష్టానికి చిల్లర ద్రవ్యోల్బణం పెరిగిపోయింది. ఆగస్టులో 4.83 శాతంగా నమోదైన వినియోగదారుల ధరల సూచీ (సిపిఐ) ఆధారిత ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో అమాంతంగా 5.54 శాతానికి పెరిగింది. 2024 అక్టోబర్‌లో నమోదైన 6.21 శాతం తరువాత ఇదే అత్యధిక స్థాయి. ఈ ఏడాది అక్టోబర్‌లో 6 శాతం పైనే అన్న అంచనాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. వరుసగా నాలుగు నెలలుగా ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఆహార ద్రవ్యోల్బణం కోరలు చాస్తోంది. ఆగస్టులో 5.97 శాతం నుంచి 7.74 శాతానికి ఎగబాకింది. ఎన్నడూ లేనంతగా... ఉల్లి ద్రవ్యోల్బణం ఏకంగా 108.09 శాతం, బియ్యం 40 శాతం, పంచదార 30 శాతం పెరిగాయి. దేశంలో పనిచేసే వారిలో 94 శాతం అసంఘటిత రంగంలోనే ఉన్నారు. వారి కొనుగోలు శక్తి రోజురోజుకూ క్ష?ణిస్తోంది. ఆదాయమంతా ఆహారం, అద్దె, రవాణా తదితర అవసరాలకే సరిపోతోంది. పిల్లలకు నాణ్యమైన విద్య, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, మందులు వంటి విషయాల్లో రాజీ పడాల్సి వస్తోంది. పొదుపు సంగతే మరిచిపోయి అప్పుల ఊబిలో కూరుకుపోతున్న దుస్థితి. దేశంలో గ్రామీణ ద్రవ్యోల్బణం 6.08 శాతానికి ఎగబాకితే, రాష్ట్రంలో 6.29 శాతానికి పెరిగింది. రాబోయే మూడు నెలల్లో పండగలు రానుండటంతో ద్రవ్యోల్బణం ఆకాశాన్నంటే పరిస్థితి. రాష్ట్రం 15 శాతం అభివృద్ధిలో ముందుకు పోతోందని ముఖ్యమంత్రి చెబుతుంటే ద్రవ్యోల్బణం దేశ సగటుకన్నా ఎక్కువగా పెరగడం గమనార్హం.

పశ్చిమాసియా సంక్ష?భం నేపథ్యంలో ఎరువులు, పురుగుమందులు, వంట నూనెలు, పప్పుల దిగుమతులు తగ్గిపోయి, ధరలు భారీగా పెరిగాయి. ఇంధన దిగుమతులను తగ్గించుకునే పేరుతో ఇథనాల్‌ను పెట్రోలులో కలిపేందుకు కేంద్రం అనాలోచితంగా తీసుకున్న నిర్ణయాలు ఆహార ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోశాయి. ఇ 20 పేరుతో బియ్యం, మొక్కజొన్న, చెరకును విచ్చలవిడిగా ఇథనాల్ తయారీకి వినియోగిస్తోంది. గత ఏడాది 32 లక్షల టన్నుల బియ్యాన్ని వినియోగిస్తే, ఈ ఏడాది జూన్ 30 నాటికే 42 లక్షల టన్నుల బియ్యాన్ని ప్రైవేటు డిస్టిలరీలకు కేటాయించారు. రూ.10 వేల కోట్లకు పైగా ప్రజల సొమ్మును రాయితీగా కట్టబెట్టారు. ఈ చర్యల వల్ల ఆహారం, పశుదాణా, నీటి వనరులు, సాగుభూములపై తీవ్ర ప్రభావం పడుతోందని ఎందరో మేధావులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల ఇదే అంశాన్ని అంచనా వేసి, తగు చర్యలు తీసుకోవాలని ప్రధాన ఆర్థిక సలహాదారు అనంత్ నాగేశ్వరన్ ఇచ్చిన సలహాను సైతం కేంద్రం పెడచెవిన పెట్టింది. ఏటా ఇతర దేశాలకు కోటి 20 లక్షల టన్నుల పంచదారను ఎగుమతి చేసే మన దేశం ఇప్పుడు భారీగా దిగుమతులపై ఆధారపడుతోంది. ఈ పరిణామాలు, ఎల్‌నినో ప్రభావంతో కోటి టన్నులకుపైగా బియ్యం ఉత్పత్తి తగ్గిపోయింది. నెల రోజుల వ్యవధిలోనే కిలోకు రూ.20 నుంచి రూ.40 వరకూ ధరలు పెరిగిపోయాయి. మొక్కజొన్న ఇథనాల్‌కు మళ్లడంతో పౌల్ట్రీ ఉత్పత్తుల, పాల ధరలు భారీగా పెరిగి సామాన్యుడు పౌష్టికాహారానికి దూరమవుతున్నాడు. మోడీ ప్రధాని అయ్యేనాటికంటే తక్కువగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంధన ధరలు ఉన్నా సామాన్యుడిపై మోపిన భారం అన్ని ధరల పెరుగుదలనూ మరింత తీవ్రం చేసింది. ఈ ఏడాది కాలంలో రూపాయి 7.5 శాతం పతనమైంది. 30 బిలియన్ టన్నుల విదేశీ మారక నిల్వలు స్టాక్ మార్కెట్ నుంచి పలాయనం చిత్తగించాయి. ఆర్‌బిఐ వడ్డీ రేట్లు పెంచడం సామాన్యులకు ఇఎంఐలను భారం చేసింది మినహా ఎఫ్‌డిఐలను ఆపలేకపోయింది. ఇప్పటికే పప్పు దినుసుల దిగుమతులు 60 శాతానికి ఎగబాకాయి.

రక్తదానం ఎవరు చేయొచ్చు?



మనం చేసే రక్తదానం అత్యవసర పరిస్థితుల్లో ఉన్న ఎంతో మంది ప్రాణాలను కాపాడటంలో సహాయపడుతుంది. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవ సమయంలో రక్తస్రావం, తీవ్రమైన అనారోగ్యాలు వంటి అనేక సందర్భాల్లో రక్తం అవసరం అవుతుంది. అయితే ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి అర్హులు కాదు. కొన్ని ఆరోగ్య పరిస్థితుల్లో తాత్కాలికంగా రక్తదానం చేయకూడదు. మరికొన్ని సందర్భాల్లో దీర్ఘకాలం లేదా శాశ్వతంగా రక్తదానానికి దూరంగా ఉండాల్సి రావచ్చు. అందుకే రక్తదానం చేయాలనే ఆసక్తి మాత్రమే కాకుండా.. మన ఆరోగ్య పరిస్థితి గురించి రక్తదానం చేసే కేంద్రంలోని వైద్య సిబ్బందికి సరైన సమాచారం అందించడం కూడా చాలా ముఖ్యం. భారత్‌లో సాధారణంగా రక్తదానం చేయాలంటే వ్యక్తి వయసు 18 నుంచి 65 సంవత్సరాల మధ్య ఉండాలి. తొలిసారి రక్తదానం చేసే వ్యక్తి వయసు 60 సంవత్సరాలకు మించకూడదు. రెగ్యులర్‌గా రక్తదానం చేసేవారికి గరిష్ఠ వయసు 65 సంవత్సరాలుగా ఉంటుంది. రక్తదాత బరువు కనీసం 45 కిలోల ఉండాలి. 350 మి.లీ. రక్తదానం చేయడానికి కనీసం 45 కిలోల బరువు అవసరం కాగా.. 450 మి.లీ. రక్తదానం కోసం సాధారణంగా 55 కిలోల కంటే ఎక్కువ బరువు ఉండాలి. రక్తదానం చేసే ముందు హీమోగ్లోబిన్, రక్తపోటు, పల్స్, శరీర ఉష్ణోగ్రతతో పాటు ఇతర ఆరోగ్య ప్రమాణాలను వైద్య సిబ్బంది పరిశీలిస్తారు. 2025లో అమల్లో ఉన్న రక్తదాతల ఎంపిక మార్గదర్శకాల ప్రకారం పురుషులు సాధారణంగా 90 రోజుల విరామంతో, మహిళలు 120 రోజుల విరామంతో మరోసారి పూర్తి రక్తాన్ని దానం చేయవచ్చు. అయితే తుది అర్హతను రక్తదాన కేంద్రంలోని వైద్య పరీక్షల తర్వాతే నిర్ణయిస్తారు. జ్వరం, ఫ్లూ, వైరల్ ఇన్ఫెక్షన్ లేదా ఇతర క్రియాశీల ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న సమయంలో రక్తదానం చేయకూడదు. పూర్తిగా కోలుకున్న తర్వాతే రక్తదానం చేయడం మంచిది. ఇటీవల ఏదైనా అనారోగ్యానికి గురైనట్లయితే.. రక్తదానం చేసే ముందు వైద్య సిబ్బందికి తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలి. రక్తదానానికి కనీస బరువు ప్రమాణం ఉంటుంది. బరువు తక్కువగా ఉన్న వ్యక్తి నుంచి రక్తం తీసుకోవడం వల్ల దాత ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. అందుకే రక్తదానం చేసే ముందు బరువును కూడా పరీక్షిస్తారు. గర్భధారణ సమయంలో మహిళలు రక్తదానం చేయకూడదు. ఈ సమయంలో తల్లి, గర్భంలోని శిశువు ఇద్దరికీ తగినంత పోషకాలు, రక్త సరఫరా అవసరం ఉంటుంది. ప్రసవం తర్వాత కూడా వెంటనే రక్తదానం ప్రారంభించకూడదు.

డ్రాగన్ ఫ్రూట్ అందరికీ మంచిదేనా..?



డ్రాగన్ ఫ్రూట్ చూడటానికి ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా, ఫైబర్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు ఉండే పండుగా చాలామందికి తెలుసు. అందుకే ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టేవారు, బరువు నియంత్రించుకోవాలనుకునేవారు దీన్ని తమ ఆహారంలో చేర్చుకుంటున్నారు. అయితే ఒక ఆహారం ఆరోగ్యకరమైనదని చెప్పడం మాత్రమే కాకుండా, అది ఎవరికి ఎలా సరిపోతుందో కూడా తెలుసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్‌ను ఎక్కువగా తీసుకుంటే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

అలర్జీలు, మధుమేహం లేదా మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్‌ను తీసుకునే విషయంలో ప్రత్యేక జాగ్రత్త అవసరం. అయితే ప్రతి ఒక్కరూ ఈ పండును పూర్తిగా మానేయాల్సిన అవసరం ఉందని చెప్పడం సరికాదు.

వ్యక్తి ఆరోగ్య పరిస్థితి, తీసుకుంటున్న మందులు, ఆహారపు అలవాట్లను బట్టి పరిమాణం మారవచ్చు. మరి ఎలాంటి వారు డ్రాగన్ ఫ్రూట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి? డ్రాగన్ ఫ్రూట్ తిన్న తర్వాత కొంతమందిలో అలర్జీ ప్రతిచర్యలు కనిపించే అవకాశం ఉంది. దురద, పెదవులు లేదా నాలుక వాపు, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే దీనిని తినడం ఆపాలి. ముఖ్యంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి తీవ్రమైన లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి.

లవంగాల పాలు ఔషధాల గని




సీజన్ మారిన ప్రతిసారి వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల జలుబు, దగ్గు, జ్వరం, కీళ్ల నొప్పులు వంటి అనేక ఆరోగ్య సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి లవంగాల పాలు అద్భుతమైన ఔషధంగా పనిచేస్తాయి. భారతీయ వంటింట్లో దొరికే లవంగాలు, పాల కలయిక శరీరానికి ఎనలేని శక్తిని ఇస్తుంది. ప్రశాంతమైన నిద్ర పడుతుంది.రోగనిరోధక శక్తి పెంపు: లవంగాలలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి పాలతో కలిసి తీసుకున్నప్పుడు శరీరంలో రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. చలికాలంలో వ్యాపించే రకరకాల ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్ని కాపాడటంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. జలుబు, గొంతు నొప్పి నుండి ఉపశమనం: లవంగాలలో ఉండే యూజినాల్ అనే కాంపౌండ్ యాంటీబాక్టీరియల్, యాంటీవైరల్ గుణాలను కలిగి ఉంటుంది. గొంతు నొప్పి, పొడి దగ్గు, నాసికా రంధ్రాల మూసుకుపోవడం వంటి సమస్యలతో బాధపడేవారు లవంగాల పాలు తాగడం వల్ల తక్షణ ఉపశమనం లభిస్తుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది: రాత్రి వేళ లవంగాల పాలు తాగడం వల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. ఇది కడుపుఉబ్బరం, గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలను సమర్థవంతంగా నివారిస్తుంది. ఆహారం త్వరగా అరగడానికి సహాయపడుతుంది. ఎముకలు, పళ్ల ఆరోగ్యానికి మేలు: పాలలో క్యాల్షియం, విటమిన్ డి సమృద్ధిగా ఉంటాయి. లవంగాలలో ఉండే మాంగనీస్ ఎముకల సాంద్రతను పెంచడానికి ఉపయోగపడుతుంది.

ఖర్జూరాలు తినొచ్చా?



ఖర్జూరాలు ప్రకృతి మనకు అందించిన అత్యంత తీపి, పోషకమైన పండ్లలో ఒకటి. ప్రాసెస్ చేసిన స్వీట్లకు ప్రత్యామ్నాయంగా, ఆరోగ్యకరమైన తీపిని కోరుకునే వారికి ఇవి ఒక అద్భుతమైన ఎంపిక. వీటిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరానికి కావలసిన ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి. అయితే, వర్షాకాలంలో ఖర్జూరాలు తినేవారు ఈ విషయాలు తప్పక తెలుసుకోవాలి. పోషకాల గని: ఖర్జూర పండ్లు రుచికే కాకుండా అద్భుతమైన పోషక విలవలకు నిలయం. ఒక మోస్తరు పరిమాణంలో ఉండే ఖర్జూరాల్లో శరీరానికి అవసరమైన విటమిన్ ఃB6, పొటాషియం, మెగ్నీషియం, రాగి, మాంగనీస్, ఐరన్ సమృద్ధిగా లభిస్తాయి. వీటిలో కొవ్వు పదార్థాలు చాలా తక్కువగా ఉంటాయి. జీర్ణ వ్యవస్థకు కొండంత అండ: ఖర్జూరాలలో పీచు పదార్థం చాలాఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా, ప్రేగుల కదలికలను క్రమబద్ధీకరిస్తుంది.క్రమం తప్పకుండా ఖర్జూరాలు తీసుకోవడం వల్ల మలబద్ధకం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు నయమవుతాయి. తక్షణ శక్తి, మెరుగైన గుండె ఆరోగ్యం: ఇందులో గ్లూకోజ్, ఫ్రక్టోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు ఉండటం వల్ల నీరసంగా ఉన్నప్పుడు ఇవి శరీరానికి తక్షణ శక్తిని ఇస్తాయి. అలాగే, ఖర్జూరాల్లోని పొటాషియం, మెగ్నీషియం సోడియం ప్రభావాన్ని తగ్గించి, రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఇవి రక్తనాళాల్లో కొలెస్ట్రాల్ చేరకుండా కాపాడి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

వినూత్న కథతో 'మత్స్య'...



హీరో వివస్వాన్ నటిస్తున్న ఫోక్ లోర్ అడ్వెంచర్ ఫిలిం 'మత్స్య'. ఈ చిత్రంతో వివస్వాన్ టాలీవుడ్ లోకి అడుగుపెడుతున్నారు.

ఈ చిత్రాన్ని జి.బి.ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సంహిత గణపతి ఇంటూరి నిర్మిస్తున్నారు. రవి గోలి, తేజ కనకాల దర్శకత్వం వహిస్తున్నారు.

ఈ సినిమా అఫీషియల్ గ్లింప్స్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. 'అమ్మా

కొత్త బెడ్ టైమ్ కథ చెప్పమ్మా..!

అంటూ బాబు అమ్మను అడగగా, ఒక ఫిష్ కథ చెప్పనా అంటూ అమ్మ చెప్పే డైలాగ్ తో "మత్స్య" గ్లింప్స్ మొదలవుతుంది. ఎన్నో వింతలు, అద్భుతాలు, ఒక ట్రావెలర్ ఉండే ఆ కథను అమ్మ చెబుతుంటే హీరో క్యారెక్టర్ ను కలర్ ఫుల్ గా పరిచయం చేశారు.

గ్లింప్స్ లో వివస్వాన్ స్టైలిష్ లుక్, అప్పీయరెన్స్, బాడీ లాంగ్వేజ్ తో ఆకట్టుకుం టున్నారు. గ్లింప్స్ చివరలో హీరో ఉన్న బోట్ కింద నుంచి మిథికల్ ఫిష్ వెళ్లడం ఆసక్తి కలిగిస్తోంది.


ఈ చిత్రంలో ఫోక్ లోర్, అడ్వెంచర్ వంటి అంశాలను మేళవించి ప్రేక్షకులకు ఒక కొత్త ప్రపంచాన్ని చూపించ బోతున్నట్లు గ్లింప్స్ తో తెలుస్తోంది. 'ఇప్పటివరకు ఈ తరహాలో సినిమాలు వచ్చినా వాటికి భిన్నంగా ఉంటూ ప్రేక్షకులను ఆసాంతం అలరిస్తుంది. ఓ మంచి సినిమాతో మీ ముందుకు వస్తున్నాం' అని మేకర్స్ తెలిపారు.

'మూకుత్తి అమ్మన్- ' సినిమా నుంచి బిగ్ అప్‌డేట్



లేడీ సూపర్ స్టార్ నయనతార ప్రధాన పాత్రలో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ ఫాంటసీ ఎంటర్‌టైనర్ చిత్రం 'మూకుత్తి అమ్మన్- '. సీనియర్ దర్శకుడు సుందర్ సి అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో నయనతార మరొకసారి పవర్‌ఫుల్ దేవత పాత్రలో కనిపించి తన అద్భుత నటనతో ప్రేక్షకులను మెప్పించబోతున్నారు. ఈ మూవీ 'మూకుత్తి అమ్మన్' చిత్రానికి సీక్వెల్‌గా రాబోతుంది. ఈ ప్రతిష్టాత్మక సినిమాను అవ్ని సినిమాస్, వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ, ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్స్, రౌడీ పిక్చర్స్ బ్యానర్లపై నిర్మాత ఇషారి గణేష్ ఎంతో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. తాజాగా, నేడు గణేష్ చతుర్థి సందర్భంగా మూవీ మేకర్స్ డబుల్ అప్డేట్స్ ఇచ్చారు.

గ్లామర్ పాత్రలకంటే బలమైన కథలే ముఖ్యం



సౌత్ సినిమా ఇండస్ట్రీలో దూసుకుపోతున్న క్యూట్ హీరోయిన్ కాయదు లోహర్ తెలుగు, తమిళ భాషల్లో వరుస సినిమాలు చేస్తూ కుర్రాళ్ల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. గతేడాది వచ్చిన 'డ్రాగన్' సినిమాతో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేసిన ఈ అమ్మడు, ఆ తర్వాత పల్లిచట్టంబి, ఫంకీ, ఇదాయం మురళి వంటి వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులను పలకరించింది. అయితే, అందరిలాగా తాను వెంటనే హిందీ ఇండస్ట్రీకి వెళ్లాలని అనుకోవడం లేదని స్పష్టం చేసింది. బాలీవుడ్‌లో అవకాశాలు వస్తున్నప్పటికీ, ప్రస్తుతం దక్షిణాదిలో తనకు లభిస్తున్న కథలు, పాత్రలు ఎంతో ఆసక్తిగా ఉంటున్నాయని తెలిపింది. ఇక్కడ వస్తున్న వైవిధ్యమైన ప్రాజెక్ట్‌లు తనను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని, అందుకే తన ప్రయాణాన్ని సౌత్ ఇండస్ట్రీలోనే కొనసాగించాలని గట్టిగా నిర్ణయించుకు న్నట్లు తేల్చిచెప్పింది. గ్లామర్ పాత్రలకంటే బలమూన కథలే ముఖ్యమని అంటొంది. తన తదుపరి చిత్రాల జాబితాలో నేచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'ది ప్యారడైజ్' తో పాటు, స్టార్ హీరో సూర్య సరసన నటిస్తున్న మరో భారీ చిత్రం, మంజుతత్తి ఉన్నాయని సంతోషంగా చెప్పుకొచ్చింది. సాధారణంగా సౌత్‌లో మంచి గుర్తింపు రాగానే ఎవరైనా సరే బాలీవుడ్ వైపు పరుగులు పెడుతుంటారు.

ఎం.ఎస్ సుబ్బలక్ష్మి బయోపిక్‌లో రష్మిక..



భారతీయ సంగీత ప్రపంచంలో చెరగని ముద్ర వేసిన దిగ్గజ గాయని, భారతరత్న ఎం.ఎస్. సుబ్బులక్ష్మి బయోపిక్‌లో నటించే అరుదైన అవకాశం టాలీవుడ్ క్రేజీ బ్యూటీ రష్మిక మందన్నను వరించింది. ఈ బయోపిక్‌కు సంబంధించి చాలా రోజుల క్రితమే రష్మిక స్క్రీన్ టెస్ట్‌లో పాల్గొన్నట్లు వార్తలు రాగా, ఇప్పుడు ఆ ప్రాజెక్ట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'ఎం.ఎస్.ఎ లెగసీ ఆన్ స్క్రీన్' అనే ఆసక్తికరమైన టైటిల్‌తో ఈ భారీ బయోపిక్ తెరకెక్కుతోందని వెల్లడించారు. ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఎం.ఎస్. సుబ్బులక్ష్మి 110వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 16న చెన్నై వేదికగా ఈ సినిమాను ఘనంగా లాంచ్ చేయనున్నట్లు పోస్టర్ ద్వారా కన్ఫర్మ్ చేశారు. ఈ ప్రారంభోత్సవ వేడుకకు టాలీవుడ్, కోలీవుడ్ గర్వించదగ్గ లెజెండ్రీ హీరో కమల్ హాసన్ ముఖ్య అతిథిగా విచ్చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో 'ఇండియన్ కోరల్ ఎన్సెంబుల్' బృందం సుబ్బులక్ష్మి గారు పాడిన కొన్ని అద్భుతమైన పాటలను ఆలపించి ఘన నివాళి అర్పించనున్నారు. సంగీత రంగంలో తిరుగులేని రికార్డులు సృష్టించడమే కాకుండా, అప్పట్లో 'సేవాసదనం', 'సాకుంతల్లై', 'సావిత్రి', 'మీరా' వంటి పలు క్లాసిక్ సినిమాల్లో నటించి నటిగానూ సుబ్బులక్ష్మి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

అడ్వెంచర్ ఫిలిం 'మత్స్య' నుంచి గ్లింప్స్ రిలీజ్



యంగ్ టాలెంటెడ్ హీరో వివస్వాన్ నటిస్తున్న ఫోక్ లోర్ అడ్వెంచర్ ఫిలిం 'మత్స్య'. ఈ చిత్రం ద్వారా వివస్వాన్ టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. ఈ మూవీకి రవి గోలి, తేజ కనకాల దర్శకత్వం వహిస్తుండగా.. జి.బి.ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సంహిత గణపతి ఇంటూరి నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా అఫీషియల్ గ్లింప్స్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. 'అమ్మా కొత్త బెడ్ టైమ్ కథ చెప్పమ్మా..! అంటూ బాబు అమ్మను అడగగా, ఒక ఫిష్ కథ చెప్పనా అంటూ అమ్మ చెప్పే డైలాగ్‌తో 'మత్స్య' గ్లింప్స్ మొదలవుతుంది. ఎన్నో వింతలు, అద్భుతాలు, ఒక ట్రావెలర్ ఉండే ఆ కథను అమ్మ చెబుతుంటే హీరో క్యారెక్టర్‌ను కలర్ ఫుల్‌గా పరిచయం చేశారు.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com